# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 28 - మే - 2026 : పేజీలు 8


## నారినాగేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం

### నీటి గుంతలో మునిగి ముగ్గురు పిల్లల మృతి



**రొద్దం మే 27 మనం న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండలం నారనాగేపల్లిలో బుధవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముగ్గురు పిల్లలు నీటి కుంటలో ఈతకు వెళ్లిమునిగిమృతి చెందారు. మృతుల్లో అన్నదమ్ములు హర్షిత్ రెడ్డి (10), దరహాస్ రెడ్డి(12)తోపాటు సృజనారెడ్డి (11) ఉన్నారు. ఒకేసారి ముగ్గురు బాలలు మరణించడంతో నారనాగేపల్లి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

## మహిళల భద్రత, చిన్నారుల రక్షణ సమాజం బాధ్యత..

### ఎస్పీ జగదీష్



**గార్లదిన్నె మే 27 మనంన్యూస్ :** మహిళల భద్రత, చిన్నారుల రక్షణ అనేది కేవలం పోలీస్ శాఖ మాత్ర మే కాకుండా సమాజం మొత్తం బాధ్యతగా తీసుకోవాలని ఎస్పీ జగదీష్ అన్నారు. బుధువారం మండల కేంద్రంలోని టీ కన్వెన్షన్ హాల్ లో మహిళలు బాలబాలికల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జగదీష్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ స్త్రీ రక్ష పోర్టల్, శక్తి టీమ్ అత్యవసరసేవల వినియోగంపై అవగా హన కల్పించారు, గ్రామీణ మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందిం చడం చట్టాలపై అవగాహన కల్పిం చరూ,రక్షణ వ్యవస్థలు స్త్రీ రక్షపోర్టల్, శక్తి టీమ్ సేవలు మరియు పోలీస్ స్టేషన్లలో లభించే అత్యవసర సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. నేరాలపై అప్రమత్తత.. గృహహింస, మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు మరియు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సాంకేతిక భద్రత అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండా లని... మహిళల ఆస్తి హక్కులపై కనీస అవగాహనకలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.సమస్యలు ఎదురైతే భయ పడకుండా వెంటనే పోలీసులను సంప్ర దించాలి, ప్రయా ణాల్లో కొత్త ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలి

మిగతా 2లో



## అనంతపురం జిల్లాలో ఘనంగా టీడీపీ మహానాడు కార్యక్రమాలు



పలు నియోజకవర్గాలలో విస్తృతంగా పాల్గొన్న ఎంపి అంబిక లక్ష్మీనారాయణ

**అనంతపురం మే 27 మనంన్యూస్ :** తెలుగుదేశంపార్టీహైబ్రిడ్‌మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారా యణ బుధవారం వివిధ నియోజకవర్గాలలో పాల్గొనడం జరిగింది. ముందుగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పాల్గొని తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంఅవురా అనేలా తెలుగుజాతి మురిసేలా హైబ్రిడ్ విధానంలో ఈసారి మహానాడు 2026 నిర్వహిం చారు గర్వంగా ఉందని, మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ కలిపి పార్టీ జండా ఆవిష్కరణతో మహానాడు పండుగ ఘనంగా ప్రారంభమైందని, పసుపు పండుగ మహానాడును ఈసారి మరింత వైభవంగా పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నాడు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ టౌన్ లో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నా తెలుగుదేశం నా బాధ్యత అనే నిదా నినాదంతో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేయడం అభినందనీయం స్త్రీ శక్తి థీమ్ తో నిర్వహిస్తున్న ఈ మహానాడు తెలుగుజాతిఆత్మగౌరవాన్నిమరింత చాటి చెబు తోందిఅన్నాడు. అలాగేరాయదుర్గం నియోజక వర్గం బొమ్మలహాలు మండలంలోని ఉద్యనహళ్లి గ్రామంలో నిర్వహించిన మహానాడు కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీని వాసులు తనయుడుకాలువ భరత్ తో కలిసి పాల్గొన్నాడు. అబ్జర్వర్ గుర్రప్ప, నాయకులు ఎంపీపీ నారా యణస్వామి, మండల కన్వీనర్ మల్లన్న, గోవింద్ కొత్తపల్లి మల్లికార్జున,

మిగతా 2లో





## ఐదేళ్లలో మా కార్యకర్త భుజం కండువా కూడా కదిలించలేకపోయారు



- తెలుగుదేశం పార్టీ బలం ఏంటో 2024లో చూపించారు
- మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- నియోజకవర్గ వ్యాప్తంగా 12క్లస్టర్లలో ఘనంగా మహానాడు
- 7చోట్ల స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- రాప్తాడులో కార్యక్రమానికి హాజరైన జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి
- మహిళలకు 33శాతం రిజర్వేషన్ చేస్తామన్న ప్రకటనపై ఎమ్మెల్యే సునీత హర్షం

మిగతా 2లో

**అనంతపురం, మే 27, మనంన్యూస్ :** గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కేసులు పెట్టినా, బెదిరించినా, దౌర్జన్యాలు చేసినా.. మా కార్యకర్త భుజం మీద ఉన్నజెండాకూడాకదిలించలేక పోయా రని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజక వర్గవ్యాప్తంగామొత్తం 12క్లస్టర్ల పరిధి లో మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. 7చోట్ల ఎమ్మెల్యే సునీతస్వ యంగాపాల్గొని..కార్యకర్తలు, నాయ కుల్లో స్ఫూర్తి నింపారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని క్లస్టర్-1లో జరిగిన కార్యక్రమంలో ఆమె నియోజకవర్గ పరిశీలకురాలు పద్మలతారెడ్డితో కలిసి పాల్గొన్నారు. కార్యకర్తలతోకలిసిభారీ ర్యాలీ నిర్వ హించారు. ర్యాలీగాపార్టీ కార్యాల యానికి వెళ్లి.. అక్కడ మహానాడును



## "పేదల పార్టీగా తెలుగుదేశం ప్రసిద్ధి

### మహానాడు వేదికపై టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు



**అనంతపురం మే 27 మనం న్యూస్:** తల్లిబిడ్డల మధ్య ఉన్న పేగు బంధం ఎంత బలమైనదో, తెలుగుదేశం పార్టీతో పేదలకు ఉన్న అనుబంధం అంతకంటే దృఢమైనదని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉద్భవించినా "పేదల పార్టీ" అనే గుర్తింపు మాత్రం తెలుగుదేశం పార్టీకి శాశ్వతంగా నిలిచిపోయిందన్నారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మహానాడు సభలో "పేదల సేవలో తెలుగుదేశం" అనే తీర్మానంపై

మిగతా 2లో

# మహిళల భద్రత, చిన్నారుల రక్షణ సమాజం బాధ్యత..

వేధింపులు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలి, తమ హక్కులను తెలుసుకుని సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అత్యవసర సహాయం కోసం డయల్ 100, 112సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్ర దించవచ్చున్నారు. గార్లదిన్నె ట్రైన్ ని ఐపీఎస్ అశ్విన్ మందీప్ అనంతపురం రూరల్ డిఎస్పిశ్రీనివాసులు,అనంతపురంమహిళా సిఐ వెంక టేశ్వర్లు సిం గనమల సిఐ గౌడ్‌లయగార్లదిన్నె ఎస్ఐగౌస్ మహమ్మద్ భాష, నార్పల ఎస్ఐ సాగర్,సింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ మహిళా పోలీసులు పాల్గొన్నారు

# “పేదల పార్టీగా తెలుగుదేశం ప్రసిద్ధి

ఆయన ప్రసంగించారు. మానవత్వం మూర్తీభవించిన మూడు తరాల కుటుంబమే తెలుగుదేశం కుటుంబమైతే, హింస, దోపిడీలు, దొమ్మీలు అరాచక రాజకీయాలే వైకాపా చరిత్ర అని విమర్శించారు. ఈ రెండు పార్టీల పాలన ఎప్పటికీ ఒకటి కాదని ప్రజలు గుర్తించాలని సూచించారు.మరో 15 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు సమర్థంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఆకలితో ఎవరూ ఉండకూడదనే సంకల్పంతో పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వృద్ధాప్య పింఛన్ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ పథకం నేడు కూటమి ప్రభుత్వంలో సమర్థంగా కొనసాగుతోందన్నారు. పని చేయలేని స్థితిలో ఇంటికే పరిమితమైన ఎన్నో కుటుంబాలకు పింఛన్ పథకం ఆశ్రయంగా నిలుస్తోందని చెప్పారు. ఒకప్పుడు కుటుంబానికి భారమని భావించిన వారే, నేడు ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసాగా మారుతున్నారన్నారు.“కూడు, గుడ్డ, గూడు అన్నది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న గృహ నిర్మాణ పథకాలు దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. పేదలు కూడా అపార్ట్‌మెంట్లలో గౌరవంగా జీవించే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణలతో ప్రభుత్వ విద్యపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. అందుకే ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రభుత్వ బడుల్లో చేరుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయ కత్వంలో 13 సార్లు డీఎస్సీ నిర్వహించి సుమారు 1.90 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని చెప్పారు. పేదలకు ప్రభుత్వ విద్యను దూరం చేసినవారికి విద్యా వ్యవస్థపై మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీల్లో 90 శాతం అమలు చేశామని పేర్కొన్న కాలవ శ్రీనివాసులు, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం వల్లే తెలుగుదేశం పార్టీ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంద న్నారు. అలాంటి గొప్ప పార్టీలో కొనసాగడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని, పార్టీ అభివృద్ధి, ప్రతిష్ట కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## యువ నాయకుడు కాల్వ భరత్‌ను కలిసిన గోవిందు

**డి. హీరేహాళ్ మే 27 మనంన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహానాడు కార్యక్రమంను మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు కాలవ భరత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలం లోని నాగలాపురం గ్రామ యువ నాయకుడు గోవిందు మర్యాదపూర్వకంగా కలిసినట్టు తెలి పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహానాడు కార్యక్ర మాలు నిర్వహించి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఒక లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చే విధంగా కూటమి ప్రభుత్వంలోముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రతి ఒక్క లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేస్తున్నారని అటు వంటి మహోన్నతమైనటువంటి కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం మాకు ఆనందదా యకంగా ఆయన పేర్కొన్నారు.అలాగే రాయదుర్గం నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడుగా మీరు చేస్తున్నటువంటి సేవలు అమోఘమని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో కాల్వ ఫౌండేషన్ఆధ్వర్యంలోఅనేకఅభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు.మండల యువ నాయకులు ఆయనకు అభినందనలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం యువ నాయకుడు గోవిందు స్టోర్స్ ఈయన మాజీ ఎంపీటీసీ వెంకటేశులు మాజీ సర్పంచ్ తిమ్మయ్య మాజీ ఎంపిటిసి హనుమంతు వసుగుడం నాయకులు వన్నూరు స్వామి గులెప్ప స్ట్రో డీలర్ బసవ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురం జిల్లాలో ఘనంగా టీడీపీ మహానాడు కార్యక్రమాలు





సంగప్ప, బలరామిరెడ్డి, కేశవరెడ్డి తోపాటు వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం డిరేహాల్ మండలంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవా లయంకళ్యాణమండపంలోనిర్వహించినమహానాడుకార్యక్రమంలో పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జి బోయ గంగాధర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున మాజీ ఎంపీటీసీ తదితరులతో కలిసి శ్రీ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చాడు, మహానాడు 2026 ను పసుపు పండుగలా విజయవంతం చేయాలనే ఉత్సాహంతోకార్యకర్తలు ముందుకురావడం, మాఇంటి పండుగ అనే నినాదం తో కార్యక్రమాలను భారీగా విజయవంతం చేయడం ఎంతో ఆనం దంగా ఉందన్నాడు బుధవారం మొదటి రోజు మూడు నియోజక వర్గాలలో నిర్వహి ంచినమహానాడు పండుగలో పాల్గొనడం నాకు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపిందని, ఈ పండుగలో వేలాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బడుగుబలహీనవర్గాల ప్రజలుమహిళలు,రైతులు యువత పాల్గొన డం ఎంతో ఆనందంగా ఉందని, ఇది మన ఊరి పండగ మన ఇంటి పండగ అనిగుర్తిస్తూ ప్రతిఒక్కరూపాల్గొనడంచూస్తుంటేఎంతోసంతోషంగా ఉందన్నాడు.





# ఐదేళ్లలో మా కార్యకర్త భుజం కండువా కూడా కదిలించలేకపోయారు

ప్రారంభిం చారు. తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, పరిటాల రవీంద్ర చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు తల్లికి గీతలాపన నిర్వహించిన అనంతరం చనిపోయిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నివాళి అర్పించారు. అనంతరం పాపంపేటలోని క్లస్టర్-4, సిండికేట్ నగర్ లోని క్లస్టర్-3, రాప్తాడులోని క్లస్టర్-6, చెన్నేకొత్తపల్లిలోని క్లస్టర్-11, తగరకుంటలోని క్లస్టర్ల-09, కనగానపల్లిలోని క్లస్టర్-10 పరిధిలోని క్లస్టర్లలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్ని చోట్ల ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. రాప్తాడులో జరిగిన కార్యక్రమంలో జోనల్‌కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించి.. ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ మహానాడు గతంలో ఒక ప్రాంతంలో జరగడం వలన చాలా మంది వెళ్లలేకపోయేవారన్నారు. కానీ ఇప్పుడు పొదుపు చర్యల్లో భాగంగా టెక్నాలజీ సాయంతో అన్ని చోట్ల మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని క్లస్టర్లలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగిందన్నారు. ఈ మహానాడు కచ్చితంగా గిన్నీస్ బుక్ లో స్థానం దక్కించుకుంటుందని అన్నారు. మహానాడు ఎప్పుడు జరిగినా వర్షం కురవడం శుభసూచకమని.. మనకు ప్రజల ఆశీర్వాదాలే కాకుండా దేవుని ఆశీస్సులు కూడా ఉన్నాయన్నారు. గత ఐదేళ్లలో కార్యకర్తలతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కేసులు పెట్టి బెదిరించినా ఎవరూ తగ్గకుండా పని చేశారన్నారు. పరిటాల రవిని ఆ రోజు రాజకీయాల్లోకి తెచ్చింది.. మ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసింది ఎన్టీఆర్ అని గుర్తు చేసుకు న్నారు. ఈ రోజు నుంచి నేటి వరకు మేము టీడీపీ జెండా వీడలేదన్నారు. రవి మరణంతర్వాత నాకు అప్పట్లో ధైర్యం లేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. నన్ను ఎమ్మెల్యేని చేసి మంత్రి పదవి ఇచ్చిన నాయకుడు చంద్రబాబు అని ఆయన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. నాలుగు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటా నని.. వారికి ఏ కష్టం వచ్చినా పరిటాల కుటుంబం అండగాఉంటుంద న్నారు. మహానాడుసందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళల పక్షానటీడీపీఎప్పటికీఉంటుందని చెప్పడానికి ఇదే నిదర్శన మని.. మహిళా లోకం ఎప్పటికీ టీడీపీతోనే ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# ఉత్సాహంగా మహానాడు వేడుకల్లో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు



**డి. హీరేహాళ్ మే 27 మనంన్యూస్ :** డిజిటల్ వేదికగా నిర్వహిస్తున్న మహానాడు వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహం గా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వర్చువల్ విధానంలో తెలుగు తమ్ముళ్లు వీక్షించేందుకు ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాను సారం ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం మొదటి రోజుగా నిర్వ హించారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నటువంటి మహానాడు వేడుకలను ఒకటవ క్లస్టర్ లో టిడిపి నాయకులు కార్యకర్తలు వీక్షించేందుకు భారీ ఎత్తున హాజరయ్యారు.రాయ దుర్గంమార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి మండల పార్టీ కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర ఆధ్వర్యంలో హిర్దేహాల్ ఆంజనేయస్వామికళ్యాణమండపంనందు వర్చువల్ విధానంలో మహానాడు వేడుకలను నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తెలుగు తమ్ముళ్లు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా ఎంపీ లక్ష్మీనారాయణ హాజరై ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమలు అందిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే ఒక కుటుంబ ప్రభుత్వానికే సాధ్యమని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీఠం వేస్తుందని ఆయన కొనియాడారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి ఒక్కరికి అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కూటం ప్రభుత్వంతో సాధ్యమని ఆయన పేర్కొన్నారు.కొన్ని సంవత్సరాలుగా రోడ్లు లేక ప్రభుత్వాలు మారిన లబ్ధి చేకూర్చలేదని రహ దారుల వ్యవస్థాపనకై ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ తరపున అనేకరహదారులు పంచాయతీలకు సంబంధించిన అభివృద్ధికార్యక్రమాల్లో ఆయన చేదోడు వాదోడుగా కూటమి ప్రభుత్వంలో సంక్షేమాలు అందిస్తూ త్రాగునీరు రోడ్డు వ్యవస్థలు లపై అభివృద్ధిని చూపిస్తూ కూటం ప్రభుత్వానికి ప్రజలకు వాయి దాలుగా ఆయన పని చేస్తున్నారన్నారు.ఇటువంటి ఎన్నో ప్రజా సంక్షేమంపై అభివృద్ధిపై పాటు పడుతున్న ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారంటూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు మండల పార్టీ కన్వీనర్ పార్టీలు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి గంగాధర సోమలాపురం ఎంపీటీసీ మొండిమల్లికార్జున అంగడి రాజశేఖర్ శంకర్ చలోపల్లి నాయకులు సొసైటీ చైర్మన్ మల్లీ గౌడ వేమిరెడ్డి నాగలాపురం నాయకులు గోవిందు తిమ్మయ్య మాజీ ఎంపిటిసి వెంకటేశులు స్టోర్ సీనా వెంకటేశులు ఓబులాపురం నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు తాయప్ప డివిఆర్ మాజీ సర్పంచ్‌సత్యప్ప గారి వెంకటేశులు కురవ సంఘం మండల అధ్యక్షులు దుర్గాప్ప నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు కోటి బసవ స్టోర్ డీలర్ రాజు బిన్నేబసప్ప కల్లెం తిప్పే స్వామి దొడగట్టు రామాంజనేయులు వీరే హాల్ మాజీ సర్పంచ్ తిప్పేస్వామి శ్రీరాములు మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు మాకాసి సిద్ధప్ప మేస్త్రి కార్డు సిద్ధప్ప దేవా మోహన్ గోపాల్ కనిగిరి వన్నూరు స్వామి గంట వెంకటేశులు గంట అంజి మడేనల్లి హనుమంతు గంగన్న గంగప్ప మురడి చెన్న వీర నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పసుపు పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం,కంబదూర్ మే 27మనంన్యూస్** : అత్యంత ప్రతిష్టాత్మకమైన పసుపు సైనికుల పండుగ మహానాడు నియోజకవర్గ పరిధిలోని కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో క్లస్టర్‌ల స్థాయిలో నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడుకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొనగ టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలుకగా, అక్కడే టీడీపీ వ్యవస్థపకుడు ఎన్టీఆర్ కి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ ద్వారా మహానాడు ప్రాంగనానికి విచ్చేసి తెలుగుదేశంజెండాఎగురవేసి, నట సార్వభౌముడికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ దేశ ప్రధాని సహకారంతో మనరాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని, మననూతిమడుగుకుదగ్గర్లోని తిమ్మసముద్రం ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతి యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశం కల్పించాబో తున్నామని, మన తెలుగుదేశం పార్టీకి యువ నాయకుడు, దేశంలో అత్యంత శక్తిమంతమైన నాయకుడు సారధ్య బాధ్యతలు చేపట్టడంతో మరో 40 ఏళ్ళు పార్టీకి డోకా లేదని, పవన్ కళ్యాణ్‌తో కలసి మరో 15 ఏళ్ళు ప్రభుత్వంలో ఉంటామని అన్నారు,

- బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికిన పసుపు సోదరులు
- యుగపురుషుడికి ఘన నివాళిఅర్పించిన ఎమ్మెల్యే, తెలుగు తమ్ముళ్ల
- కృష్ణుడి ఆలయానికి ఒక లక్షరూపాయలు ఇస్తానని ఎమ్మెల్యే సురేంద్రబాబు హామీ

నూతిమడుగు బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామని, తిమ్మసముద్రం వరకు రోడ్డు కూడా త్వరలోనే రాబోతున్నాయని, ఆసుపత్రి పూర్తయిందని త్వరలోనే ప్రారంభిస్తామని, కర్తనపర్తి రోడ్డు కూడా త్వరలో పూర్తి చేస్తామని, గురుకుల పాఠశాల కూడా ప్రయత్నాలు చేస్తున్నామని, ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యువ నాయకుడు అండగా ఉన్నాడని తెలిపారు. నూతిమడుగు గ్రామంలో ఆగిపోయిన శ్రీ కృష్ణుడి ఆలయానికి తన వంతుగా 1 లక్ష రూపాయలు తన స్వంత నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.





## వర్చువల్ మహానాడుకు వచ్చే పసుపు సైనికులకు

### మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం మే 27 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ పసుపు సైనికుల పెద్ద పండుగ మహానాడును దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడటం, పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్ విధానంలో క్లస్టర్ల పరిధిలో జరుగుతున్న పసుపు సంబరాలకు తరలి వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అయిన పసుపు సైనికుల కోసం అకాల వర్షం భీభత్సమ్ సృష్టించిన దేవినేని అవినాష్ మధ్యాహ్నం మంచి విందు భోజనాలను సిద్ధం చేయించి ప్రతి క్లస్టర్ కు ప్రత్యేక వాహనాల ద్వారా అందించేలా చర్యలు చేపట్టగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సిద్ధమవుతున్న వంటకాలనుపరిశీలించి,అన్ని క్లస్టర్లకు పంపేందుకు సిద్ధమైన బాక్స్ లను అన్నింటిని పరిశీలించారు..మధ్యాహ్నం భోజనాలు కూడా ప్రతి క్లస్టర్ కు సమయానికి అందేలా చూడాలని సూచించారు..



# శాస్త్రీయ ఆలోచనలే 'ఆర్థిక' సోపానాలు

### మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ స్పష్టం



**అనంతపురం, మే 27, మనంన్యూస్:** ప్రస్తుతం ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు పరిష్కార మార్గం శాస్త్రీయంగా ఆలోచించడంతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ, జేవీవీ రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం. గేయానంద్ స్పష్టం చేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా విస్తృత స్థాయి సమావేశం బుధవారం నగరంలోని కె.ఎస్ఎ.న్ మహిళ డిగ్రీ కళాశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గేయానంద్ మాట్లాడుతూ కొన్ని దేశాలు ఇతర దేశాలపై అజమాయిషీ చేస్తూ, ఆధిపత్య ధోరణితో వ్యవహరించడం వల్ల చాలా దేశాలు సమస్యల్లోకి కూరుకుపోయాయన్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ అనేక ఇబ్బందులు పాలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం భారత దేశంలోని సంపద ఎక్కువ భాగం ఒక్క శాతం బిలినియర్ల దగ్గరేఉండడంఆర్థిక అసమానత్వానికి నిదర్శనమని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల వల్ల ఎప్పటికైనా ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పదని ఆయన అన్నారు. ఆర్థిక సమస్యలను తట్టుకోవడం అంటే శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడమే కాకుండా ఆచరించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తూ బలమైనసైన్స్ ఉద్యమంగా కొనసాగుతుందని జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.మాణిక్యం శెట్టి అన్నారు. ఈ ఏడాది కాలంలో చేసే కార్యక్రమంలో సభ్యత్వం చేర్పించడంతో మొదలవుతుందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఎక్కువ సభ్యత్వం చేర్పించాలని ఈ సందర్భంగా ఆయన జిల్లా నాయకత్వాన్ని కోరారు. మన దేశం పరిపాలన విధానాన్ని మన దేశం కంటే వెనుకబడిన దేశాలతో పోల్చుకొని సంబరపడడం సరికాదని, మనకంటే అన్ని రంగాలలో ముందున్న దేశాలతో పోల్చుకొని పోటీతత్వం అలవర్చు కోవడం భావ్యమని జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు తెలిపారు. మన జిల్లాతో పాటు రాష్ట్రంలోనే బలమైన సైన్స్ ఉద్యమంగా జెవివి ని తయారు చేయడమే మన లక్ష్యంగా ఉండాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కె.చిత్తప్ప అధ్యక్షత వహించిన ఈ సమావేశ ప్రారంభంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి. ప్రసూన జనవిజ్ఞాన వేదికలో పనిచేస్తూ ఈ మధ్యకాలంలో మరణించిన నాయకులకు సంతపాన్ని తెలియజేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, కోశాధికారి ఎస్.మహమ్మద్ జిలాన్ సీనియర్ నాయకులు ఎ.రాజమోహన్ జిల్లా నాయకులు ఎస్.తిరుపాల్ ఎం.రామిరెడ్డి, కె.ప్రసాద్ రెడ్డి, పి.వెంకటరామిరెడ్డి ఎన్.రంగనాథ్, శివానంద, జగదీష్, రాఘవేంద్ర, సోమనాథ్ సమతా నాయకులు రాధా, లక్ష్మి, శశికళ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 లోగా రేషన్ కార్డుల ఈ-కేవైసీ పూర్తి చేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

**పుట్టపర్తి మే 27 మనంన్యూస్:** బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ జూన్ 2వ తేదీ లోగా తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గడువులోగా పూర్తి చేయని యూనిట్లను తొలగించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పూర్తి చేయాలని పౌరసరఫరాల ఉప తాసిల్దార్లను ఆదేశించారు.గ్యాస్ డెలివరీ, రేషన్ పంపిణీ, అక్రమ రవాణా అరికట్టడం, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల తనిఖీలు నిరంతరం చేపట్టాలన్నారు. ఐసిడిఎస్, సోషల్ వెల్ఫేర్, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో వసతులు, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ తనిఖీలపై మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం పనితీరుపై జేసీ సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ సురేష్ కుమార్



వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, లీగల్ మెట్రాలజీ మరియు ఫుడ్ సెక్యూరిటీ అధికారుల శాఖలలో ఉన్న ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ సురేష్ కుమార్,జిల్లా తూనికలు కొలతల అధికారి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీఈఓ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పౌరసరఫరాల డీటీలు పాల్గొన్నారు.

## నీలకంఠాపురంలో నూతన లైబ్రరీ భవనానికి ఘనంగా భూమి పూజ

### - కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి



**మడకశిర,మే 27,మనంన్యూస్**: ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా దినదిన అభివృద్ధి చెందుతున్న నీలకంఠా పురంలో నూతన గ్రంథాలయం భవనం ఏర్పాటుకు మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సభ్యులు,నీలకంఠాపురం దేవస్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ రఘువీరా రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా అయనమాట్లాడుతూ నీలకంఠాపురంలో గ్రంథాలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. సుమారు 46 సంవత్సరాల క్రితమే గంగలవాయిపాళ్యం, గోవిందపురం పంచాయతీలకు చెందిన గ్రామాల పెద్దలు చందాలు వసూలు చేసి, ఎంతో కష్టపడి ఈ లైబ్రరీని నిర్మించారని ఆయన గుర్తు చేసుకున్నారు.నాటి తరం జ్ఞాపకాలకు, చదువుల ప్రాముఖ్యతకు సజీవ సాక్ష్యంగా నిలిచిన ఈ గ్రంథాలయాన్ని నేటి తరానికి అనుగుణంగా, ఆధునిక వసతులతో పునర్నిర్మించేందుకు తన సోదరులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ శాంతా జయరాం ముందుకురావడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ నూతన లైబ్రరీ భవనం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఎంతో ప్రయోజనకరంగా మారనుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, దేవస్థానం కమిటీ సభ్యులు, వైద్యాధికారులు స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పండుగా వాతావరణంలో టిడిపి మహానాడు

పార్టీ వ్యవస్థాపకులు నట సార్వభౌమ ఎన్టీఆర్ కు ఘన నివాళులు



**రొళ్ల,మే 27,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్ల లక్ష్మీ ప్యాలెస్‌లో పండుగా వాతా వరణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ డిజిటల్ మహానాడు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,నట సార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహంనకు ప్రత్యేక పూజలు జరిపి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తొలి రోజు మహానాడు కు రొళ్ల మండలంలోని నాయకులు,కార్యకర్తలు,పార్టీ అను బంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరయ్యారు.పసుపు పండుగా సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప,మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి,టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న,క్లస్టర్ కో కన్వీనర్ గుడ్డుగురుకి మారుతి.ప్రజా ప్రతి నిధులు,పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దీన దయాళ్ అంత్యోదయ యోజన పథకం మహిళకు వరం

- గ్రామీణ మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

- బిజెపి నాయకుడు రవిభూషణ్



**రొళ్ల,మే 27,మనంన్యూస్:** దీన దయాళ్ అశీత్యోదయ యోజన పథకం ద్వారా గ్రామీణ మహిళల సాధికారతకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని బిజెపి నాయకుడు ఎస్.రవిభూషణ్ తెలిపారు.రొళ్ల బిజెపి కార్యాలయంలో బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ తీసుకున్న సహసోపేత నిర్ణయంలో భాగంగా గ్రామీణ మహిళలకు ఓ వరంగా నిలుస్తుందన్నారు.ఈ పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు ఎలాంటి జామీను లేకుండా రూ 10లక్షలు వరకు ఋణ సదుపాయం కల్పించడం జరిగింద న్నారు. ప్రధాని మోడీ గ్రామీణ మహిళలు ఆర్థిక స్వలాంబానకు దీనదాయళ్ అంత్యోదయ యోజన పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. మహిళలు ఈ పథకం సద్వినియోగం చేసుకొని త ద్వారా తమ కుటుంబ, ప్రాంత అభి వృద్ధికీ పాటు పడాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు బద్రినాయక్,రాయుడు,నాగరాజ్, గోవిందు, మంజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జక్కేపల్లిలో జరిగే పసుపు పండుగా మహానాడును జయప్రదం చేయండి

రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ నారాయణ



**మడకశిర,మే 27,మనంన్యూస్:** నేడు గురువారం మడకశిర మండలం, మెళ వాయి పంచాయతీ క్లస్టర్ 8 జక్కేపల్లి గ్రామంలో జరిగే పసుపు పండుగా మహానాడును జయ ప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీ నారాయణ తెలి పారు. బుధవారం విలేకరులతో అయన మాట్లా డుతూ నేడు రెండవ రోజైన గురువారం హైబ్రిడ్ మహానాడు కార్యక్రమానికి క్లస్టర్ 08 పరిధిలో ని మెళవాయి,గుండుమల,కదిరేపల్లి, వైబిహళ్ళి,గంగుల వాయిపాళ్యం, గోవి ందపురం, హరేసముద్రం మనూరు, గ్రామ పంచాయతీ లకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు యాని మేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పసుపు సైన్యం తదితరులుఅత్యధికజనసమూహంతోమహానాడుసభకు హాజరు కావాలన్నారు. ఈ పసుపుపండుగామహానాడుకు ముఖ్య ఆతిథులుగా ఎమ్మెల్యే, టిడిపిజిల్లా అధ్యక్షుడు ఎంఎస్‌రాజు,మాజీఎమ్మెల్సీ తిప్పేస్వామి హాజరైవుతా రన్నారు.ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ నాయకులు పసుపు కండువా మేడలో వేసుకుని,ఐడి కార్డులతో హాజరు కావాల్సిందిగా చైర్మన్ లక్ష్మీ నారాయణ కోరారు.

# కండువా కన్నెర్ర చేస్తే కనుమరుగే

▪ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ▪ ఘనంగా మహానాడు కార్యక్రమాలు



**ఆత్మకూరు మే 27 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కసితో కన్నెర్ర చేస్తే 2024లో వైసీపీ పార్టీ కనుమరుగవడం ఖాయమని రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు సనప క్లస్టర్లలో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి గ్రామంలో సమూహంగా ర్యాలీ నిర్వహించారు డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని వీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేని సత్కరించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు సృష్టించి కేసులు పెట్టిన బెదిరించిన దౌర్జన్యాలు చేసిన టిడిపి కార్యకర్తల భుజం మీద ఉన్న జెండాను కూడా కదిలించలేకపోయారని అన్నారు గతంలో మహానాడు ఒక ప్రాంతంలో జరగడం వలన చాలామంది వెళ్లలేకపోయాం న్నారు ఇప్పుడు పొదుపుచర్యలో భాగంగా టెక్నాలజీ సాయంతో అన్నిచోట్ల మహానాడు నిర్వహిస్తున్నార న్నారు ఈ కార్యక్రమం కచ్చితంగా గిన్నిస్ బుక్ లో స్థానం దక్కించుకుంటుందని అన్నారు మహానాడు ఎప్పుడు జరిగినా వర్షం కురవడం శుభసూచక మని ప్రజల ఆశీర్వాదాలు కాకుండా దేవుని ఆశీస్సులు కూడా ఉన్నాయన్నారు గత వైసిపి పాలనలో కార్యకర్తలతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు కేసులు పెట్టి బెదిరించిన ఎవరూ తగ్గకుండా కార్యకర్తలు పని చేశారన్నారు పరిటాలరవిని రాజకీయాల్లోకి తెచ్చింది ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిని చేసింది ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు ఆనాటి నుండి నుంచి నేటి వరకు టిడిపి జెండా వీడే లేదన్నారు రవి మరణం తర్వాత నాకు అప్పట్లో ధైర్యం లేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు ఎమ్మెల్యేగా మంత్రి గా చేశారన్నారు నాలుగు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఏ కష్టం వచ్చినా పరిటాల కుటుంబం అండగా ఉంటుందన్నారు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం పట్ల ఆమె



కృతజ్ఞతలు తెలిపారు మహిళల పక్షాన టిడిపి ఎప్పటికీ ఉంటుందని చెప్పటానికి ఇదే నిదర్శనమని మహిళా లోకం ఎప్పటికీ టిడిపి తోనే ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు అనంతరం నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అన్న దానం చేశారు ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే సోద రుడు ధర్మవరపు బాలాజీ రాష్ట్ర సూక్ష్మ పరిశ్రమల డైరెక్టర్ భూమే వెంకటనారాయణ మండల కన్వీనర్ శ్రీనివాసులు పి ఆలేరు సొసైటీ చైర్మన్ గడిపూటి కృష్ణమోహన్ చౌదరి మండల నాయ కులు నరసింహ చౌదరి కందుల ఓబుళపతి రామ్ దాసు మనోరంజన్ హక్కులన్నా మూడిండ్ల ఆ దెబ్బ పలమాసి సూరి పిల్లల వేణుగోపాల్ పూల ఓబుళపతి చికెన్ వలి బాబా దుబ్బ రవీంద్రారెడ్డి పెద్ద లక్ష్మమ్మ ఏకాంత పల్లి మనోహర్ ఎం వెంకటేశులు బొమ్మయ్య కాయగూరల ఓబుళపతి రాజా రమేష్ గాలి నరసింహులు గురు దిండ్ల బాలా నాయక్ సింగంపల్లి నరసింహులు ఉమాపతి మాధవరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ధర్మవరం 11వ క్లస్టర్ పసుపు పండుగ మహానాడు కార్యక్రమం

- మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న,తనయుడు సునీల్ కుమార్‌లు



**మడకశిర,మే 27,మనంన్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా,ధర్మవరం పట్టణంలోని 11వ క్లస్టర్ పరిధిలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ పసుపు పండుగా కార్యక్రమానికి మడకశిర మాజీ ఎమ్మెల్యే మద్దనకుంటఈరన్న,తనయుడుటిడిపి యువనాయ కుడు డాక్టర్ సునీల్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు తెలుగుదేశం వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటుడు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాశీ తో పాటు దివంగత నేత స్వర్గీయ పరిటాల రవీంద్ర వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పి ంచారు.అనంతరం నాయకులు,కార్యకర్తలను ఉద్దేశిస్తూ ప్రసంగిం చారు.మనం ప్రతి ఏటా జరుపుకునే మహానాడును ఈసారి మహానాడు 2026గా హైబ్రిడ్ విధానంలో చారిత్రాత్మకంగా జరుపుకుంటున్న సందర్భంగా 'నా తెలుగుదేశం,నా బాధ్యత' ఎంతో అమోఘమని అయన కొనియాడారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి శ్రేణులు మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు శాలువా





కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం నకు చెందినటిడిపినాయకులు,మాజీఎంపీపీలు ఆదినా రాయణ, అశ్వత్థామప్ప,యమాజీ మున్సిపల్ చైర్మెన్ ప్రకాష్,ఎస్సీ సెల్ నాయకుడు కెంచప్ప,నాయకులు రంగనాథ్, శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమాలు జరగలేదు

- ఓపెన్ ఎయిర్ జైలు ఇంచార్జి సూపరింటెండెంట్ వసంత్ కుమార్

**అనంతపురం, మే 27 మనం న్యూస్ :** భారీ వృక్షాలను విక్రయించారన్న అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అవన్నీ వాస్తవం కాదని, ఇక్కడ ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని ఓపెన్ ఎయిర్ జైలు ఇంచార్జి సూపరింటెండెంట్ వసంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బుక్కరాయ సముద్రం మండల పరిధిలోని ఓపెన్ ఎయిర్ జైలుకు అనుబంధంగా ఉన్న వ్యవసాయ క్షేత్రంలో అకాల వర్షాల కారణంగా విద్యుత్ తీగలపై నివాస ప్రాంతాలపై రోడ్డుకు అడ్డంగా కుప్పకూలిన భారీ వృక్షాల సమాచారాన్ని అటవీ శాఖ ఉన్నతాధికా రులకు సమాచారం అందించామని, ఆ తర్వాత చెట్లను కట్ చేసి అధికారికంగా వేలంపాటల్లో విక్రయించనున్నట్లు తెలిపారు. కానీ వాస్తవాలకు విరుద్ధంగా కొంత మంది ఓపెన్ ఎయిర్ జైల్లో జరుగుతున్న సంఘటనకు విరుద్ధంగా అసత్యాలను ప్రచారంచేస్తూ తమకుఅపఖ్యాతిని ఆపాదిం చేం దుకుప్రయత్నాలు చేస్తున్నారని, ఇందులో ఎలాంటి వాస్తవాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఇక్కడ



ఎలాంటి అవినీతి అక్రమాలకు తావుం దదని, ఏ చిన్నకార్యక్రమంతలపెట్టాలన్నా.. జిల్లా ఉన్నతా ధికారులు,సంబంధితశాఖల ఉన్నతాధికా రులకు ముందస్తుగాసమాచారంఇచ్చివారి అను మతి,ఆదే శానుసారమే కార్యక్రమాలు జరుగుతాయి తప్ప.. సొంతనిర్ణయాలుతీసుకొని అక్రమాలకు పాల్ప డేందుకు అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా అమరాపురం హేమావతిలలో పండుగా వాతావరణంలో టిడిపి మహానాడు



- పార్టీ వ్యవస్థాపకులు నట సార్వభౌమ ఎన్టీఆర్ కు ఘన నివాళులు



**అమరాపురం,మే 27,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం,హేమావతిలలో పండుగా వాతా వరణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,నట సార్వబౌమ నందమూరి తారక రామారావు విగ్రహంనకు ప్రత్యేక పూజలు జరిపి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. తొలి రోజు మహానాడు కు మండలంలోని అమరాపురం,హేమావతి క్లస్టర్ పరిధిలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ప్రజాప్రతి నిధులు, మహిళా నాయకురాళు ,,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో హాజరయ్యారు. పసుపు పండుగా సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల





కన్వీనర్ కృష్ణ మూర్తి,సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గంటిడిపి బిసిసెల్ అధ్యక్షుడు పి ఎస్ మారుతి ప్రసాద్,క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్,కో కన్వీనర్ మంజు తారక్,టిడిపి మండల మాజీ కన్వీనర్ ఎల్.శివరుద్రప్ప, టిడిపి యూత్ శివకుమార్ యాదవ్(కెఎన్ఎం)సింగల్ విండో డైరెక్టర్లు దాదాపీర్,ధనుంజయ ,తదితరులు ప్రజాప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సఖ్యతగా మెలుగుతూ... పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మహానాడు సమావేశంలో ఎంపీ బి కే పార్థసారథి, పరిటాల శ్రీరామ్ పిలుపు..
- అంగరంగ వైభవంగా మహానాడు మహోత్సవాలు



**ధర్మవరం అర్బన్ మే 27 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఆనాటి నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని... ఆ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పని చేస్తూ సఖ్యతగా మెలగాలని పార్టీ విజయానికి కృషి చేయాలని ఎంపీ బీకే పార్థసారథి, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 12 క్లస్టర్లు మహానాడు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ధర్మవరం మండలం ఏలుకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వర్చువల్ మహానాడుకార్యక్రమంలోహిందూపురం పాం ర్లమెంటు సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ కార్యకర్తలకు నాయకులకు ఇచ్చిన ప్రసం గాన్ని సమయస్ఫూర్తిగా ఆలకించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ వారి ఆశయాలను తూచా తప్పకుండా పాటించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పార్టీని ఏర్పాటు చేసిన కొన్ని నెలలకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేదల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియా డారు. అలాంటి మహనీయుడు ఏర్పాటు చేసిన పార్టీలోమనందరంఉండడంఎంతో హర్షనీయమ న్నారు. అంకితభావంతో పార్టీ కోసం పని చేయా లని నాయకులు, కార్యకర్తలకు వారు పిలుపు నిచ్చారు. అదేవిధంగా తాడిమూరు మండలంలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో





పరిటాలశ్రీరామ్పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. గొట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. అదేవిధంగా ధర్మవరం పట్టణంలోనే ఎల్పికేపురం కాలనీలో అంగరంగ వైభవంగా మహానాడు కార్యక్రమాన్ని ఆ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలతో పాటు పలు సామస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మవరం తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిచే సుధాకర్, రామ్మోహన్ నాయుడు, రమేష్, రామ్మోహన, భీమనేని ప్రసాద్ నాయుడు, శ్రీనివాసులు, పురుషోత్తం గౌడ్, తలారి చంద్ర, మేకల రామాంజనేయులు, జంగం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.





# ఆసిఫ్ అచ్ఛహై..

వై ఎస్ జగన్ ఆప్యాయత పలకరింపు

అధినేతను కలిసిన మైనార్టీ నాయకులు ఆసిఫ్



**అనంతపురం, మే 27 మనంన్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మైనార్టీ విభాగం నాయకుడు అనంతపురం నగర ఉపా ధ్యక్షుడు ఆసిఫ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాల యంలో జరిగిన ఈ భేటీలో పలువురు నేతలుకూడాపాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆసిఫ్ను వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయంగా"ఆసిఫ్అచ్చాహై.."అంటూ పలకరించారు. మైనార్టీల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు. వైఎస్ జగన్ను కలిసిన అనంతరం మైనార్టీ నాయకుడు ఆసిఫ్ మీడియాతో మాట్లాడారు. తమపై ఎల్లప్పుడూ ప్రత్యేక అభిమానాన్ని చూపే అధినేత వైఎస్ జగన్కు కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీలహక్కులకోసం,వైఎస్సార్సీపీబలోపేతం కోసం క్షేత్రస్థాయిలో మరింత గట్టిగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆసిఫ్ పునరుద్ఘాటించారు. జగనన్న చూపినఆప్యాయతతమలోమరింతఉత్సాహాన్నినింపిందని ఆయన పేర్కొన్నారు.

# అనంతపురంలో డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**అనంతపురం,మే 27 మనంన్యూస్ :** అనంతపురంనగరంలోని శ్రీశ్రీశ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి గుడిలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీడిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం పనిచేసిన పార్టీ అని తెలిపారు. కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలిచిన పార్టీ టిడిపి మాత్రమేనని అన్నారు. అలాగే డిజిటల్ మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, అభివృద్ధికార్యక్రమాలుకార్యకర్తలకుచేరువఅవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలోక్లస్టర్యూనిట్ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జీలు, నాయకురాలు పద్మ గౌరీ, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు మంజు , నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలను టీడీపీ తప్పుదారి పట్టిస్తోంది

- ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలు చేశారా?
- వైఎస్ఆర్సీపీ హిందూపురం నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు కులశేఖర్ రెడ్డి ప్రశ్న

**చిలమత్తూరు, మే 27, మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాల అమలు అం శంపై చర్చకు సిద్ధమంటూ మంత్రి నారా లోకేష్ వైఎస్ఆర్సీపీకి సవాల్ విసరడం హాస్యాస్పదమని వైఎస్ఆర్సీపీ హిందూపురం నియోజకవర్గ పంచా యతీరాజ్ విభాగం అధ్యక్షుడు కులశేఖర్ రెడ్డి విమర్శించారు. ముందుగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రెండేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఎక్కడ అమలు చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్త పెన్షన్ల



మంజూరులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని, అర్హులైన వేలాది మంది కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకి 1500 రూపాయలు ఎక్కడ ఇచ్చారో చెప్పాల న్నారు. వైఎస్ఆర్సీపీప్రభుత్వహయాంలో గ్రామ స్థాయిలోనే సంక్షేమం ప్రజలకు చేరిందని, నేరుగా లబ్ధిదారులఖాతాల్లో నిధులు జమ చేసిన విధానాన్ని ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకున్నారని పేర్కొన్నారు. ప్రజలకుఇచ్చినహామీలఅమలుపై ముందుగా సమా ధానంచెప్పినతర్వాతేవైఎస్ఆర్సీపీతోచర్చల గురించి మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ కి సూచించారు.

# విద్యుత్ సమస్యకు చెక్

**– ఏఈ శంకర్ నాయక్, టీడీపీ నాయకుడు రామప్పకు కృతజ్ఞతలు – ఎస్సీ కాలనీ వాసులు**



**కణేకల్ మే 27 మనంన్యూస్ :** మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు గత కొద్ది సంవత్సరాల కాలం నుండి తక్కువ ఓల్టేజ్, మరియు కరెంటు సమస్యతో సతమతమవుతున్న నేపథ్యంలో ఆ కాలనీవాసులు, యువత, మరియు ఆ కాలనీ నివాసుడైన శివరాజ్ ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు రామప్ప దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఆయన స్పందించి మండల విద్యుత్ శాఖ ఏఈ శంకర్ నాయక్ కు సమస్యను చేరవేసారు. ఈ సందర్భంగా ఏఈ వెంటనే స్పందించి గతంలో ఉన్న 10 కెవి ట్రాన్స్ ఫార్మర్ వలన ముఖ్యంగా కాలనీ జనాభా పెరగడంతో ఈ సమస్య ఏర్పడిందని గుర్తించిన ఏఈ వెంటనే ఆ కాలనీ నందు 15 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటుచేసి ఏళ్ళ తరబడి ఉన్న సమస్యకు చెక్ పెట్టారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ వెంటనే స్పందించి సమస్యను తీర్చిన టిడిపి నాయకుడు రామప్ప, ఏఈ శంకర్ నాయక్, శివరాజ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువకులు పాల్గొన్నారు.

## కోటి బసవను సన్మానించిన అంబికా లక్ష్మీనారాయణ



**డి. హీరేహాళ్ మే 27 మనంన్యూస్ :** మండలంలోని హిర్దేహల్ ఆంజనేయ స్వామి కళ్యాణమండపం నందు ఘనంగా మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ హాజరైన నేపథ్యంలో రాయదుర్గం తాలూకా కురుబ అధ్యక్షుడు కోటి బసవ ఎంపిక పట్ల మండల టిడిపి సభ్యులు కన్వీనర్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, టిడిపి క్లస్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నియోజకవర్గ కురువ సంఘం అధ్యక్షుడు కోటి బస్సును సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కందారు దుర్గాప్ప ఉపాధ్యక్షులుగ మరి స్వామి కురుబ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జూదమాడుతూ పట్టుబడిన 7 మంద బైండోవర్

**గుడిబండ మే 27 మనంన్యూస్ :** గుడిబండ మండలంలో పోలీసులకు పట్టుబడిన ఏడు మంది జూదరులను బుధవారం స్థానిక తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని గుడిబండ ఎస్సై రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఒక సంవత్సర కాలానికి 5 లక్షల రూపాయలు సూరిటీ తో బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. బైండోవర్ అయిన వాళ్ళు మళ్ళీ ఒక సంవత్సరం లోపల జూదమాడుతూ పట్టుబడితే ఒక్కొక్క మనిషికి ఐదు లక్షల రూపాయలు ఎంఆర్ఓముందు కట్టాల్సి ఉంటుంది, లేనియెడల జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు గత రెండు నెలలుగా సుమారు 27 మందిని బైండోవర్ చేయడం జరిగిందని వీళ్ళందరూ కూడా ఒకసంవత్సరంలోపలపట్టుబడితే కచ్చితంగా ఐదు లక్షల రూపాయలు కట్టాల్సి ఉంటుంది. లేనియెడల ఒకసంవత్సర కాలం పాటు జైలుకు పంపడం జరుగుతుందని, అందువల్ల ఎవరుకఓడా జూదమాడకండి జీవితాలు/ కుటుంబాలును విచ్ఛిన్నం చేసుకోకండిఅని గుడిబండ ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు.



# వేలాది మంది కార్యకర్తల నడుమ పండుగగా మహానాడు

- తాడిమర్రిలో భారీ ర్యాలీ.. 12క్లస్టర్లలో ఘనంగా కార్యక్రమం
- తొలి రోజు ఆరు చోట్ల పాల్గొన్న పరిటాల శ్రీరామ్
- జూన్ నుంచి గ్రామ గ్రామాన టీడీపీ సమావేశాలుంటాయన్న శ్రీరామ్



**బత్తలపల్లి, మే 27 మనంన్యూస్ :** ఎక్కడ చూసినా పసుపు జెండాలే.. ఎక్కడ విన్నా జై తెలుగుదేశమే.. ఎవర్ని చూసినా ఆత్మవిశ్వాసం, ధైర్యం.. ఇవీ మహానాడు సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో కనిపించిన దృశ్యాలు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు తొలి రోజు కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో ఘనంగా జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 12క్లస్టర్ల పరిధిలో కార్యక్రమం జరగ్గా.. టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆరు చోట్ల స్వయంగా పాల్గొన్నారు. ముందుగా తాడిమర్రి మండల కేంద్రంలో శ్రీరామ్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ సర్కిల్ నుంచి వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. జై తెలుగుదేశం అన్న నినాదాలతో తాడిమర్రి హోరెత్తింది. అనంతరం బాలాజీ ఫంక్షన్ హాల్లో జరిగిన మహానాడుకు శ్రీరామ్ హాజరయ్యారు. ఎంపీ పార్థసారథితో పాటు ధర్మవరం నియోజకవర్గ అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెండా వందనం చేసిన అనంతరం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి ముదిగుబ్బ మండలం సానెవారిపల్లి, ముదిగుబ్బ కేంద్రంలోని బాలాజీ కళ్యాణ మండపం, ధర్మవరం రూరల్ మండలంలోని ఏలుకుంట్ల గ్రామం, బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్.కే.ఫంక్షన్ హాల్, రామాపురం గ్రామాల్లో జరిగిన మహానాడు కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన మహానాడు కార్యక్రమాలకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వెళ్లేవారని.. అయితే పొదుపు చర్యల్లో భాగంగా అందరికీ ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వర్చువల్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. దీని ద్వారా మన ప్రాంతంలోనే మహానాడు నిర్వహించుకునే అవకాశం వచ్చింది. 12క్లస్టర్ల పరిధిలో జరిగిన ఈ వేడుకలో వేలాది మంది పాల్గొన్నారన్నారు. మరోసారి ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ బలం ఏంటన్నది చూపించారన్నారు. ఈ రెండు రోజుల్లో జరగబోయే సమావేశంలో 20తీర్మాణాలకు ఆమోదం తెలుపుతారన్నారు. వీటిని మళ్లీ గ్రామ గ్రామాన తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గత రెండేళ్లుగా పార్టీ క్యాడర్ కొన్ని చోట్ల స్తబ్ధుగా ఉందని.. కానీ ఇటీవల జాతీయవర్కింగ్ప్రెసిడెంట్నారా లోకేష్ బత్తలపల్లికి వచ్చినప్పుడు పలికిన ఘన స్వాగతంతో రాష్ట్రం మొత్తం ఇటు వైపు చూసిందన్నారు. నారా లోకేష్ పై అభిమానం ఎలా ఉంటుందో చూపించారన్నారు. ఇప్పుడుఅదే ఉత్సాహంతో ముందుకెళాల్సిన అవసరం ఉందన్నారు. గత కొన్ని రోజులుగా మనం అనుకుంటున్న పనులు జరగలేదనే నిరుత్సాహం ఉంటుందని.. కానీ మనం ప్రజల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మనంవచ్చిందే పోరాటాల నుంచి అని, విబేధాలన్నీ పక్కన పెట్టి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. వచ్చే జూన్ నెల నుంచి గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించుకుందామని.. నాయకులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొనన్నారు. గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని పిలుపునిచ్చారు. మహానాడు తర్వాత ధర్మవరంలో టీడీపీ శ్రేణులు చేపట్టబోయే కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా ఉండాలనిశ్రీరామ్అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థి సమగ్ర అభివృద్ధికి నిలయం ప్రభుత్వ పాఠశాలలు

**మండల విద్యాశాఖ అధికారులు**

**బొమ్మనహాళ్ మే 27 మనంన్యూస్ :** ప్రతి విద్యార్థి దశలో విద్యార్థికి అవసరమైన విజ్ఞానంతో పాటు శారీరక ఎదుగుదలకు మరియు ఆరోగ్యకరంగా జీవించేందుకు సమాజంలో విద్యార్థి ఏ విధంగా జీవనం సాగించాలి అనేటువంటి సమగ్రమైన అభివృద్ధికి నిలయాలుగా ప్రభుత్వ పాఠశాలలు నిలబడి ఉన్నాయని మండల విద్యాధికారులు వీరన్న , మల్లికార్జునులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పలుగ్రామాలలోఆయా పాఠశాల సిబ్బంది ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించేందుకు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కమిటీలు ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లి దండ్రులను, విద్యార్థులను కలిసి అడ్మిషన్లు నిర్వపించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం నుండి కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లో భాగంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బూట్లు , యూనిఫామ్, బ్యాగ్ వంటివి అంది ంచడంతో పాటుగా, తల్లికి వందనం ద్వారా 15 వేల రూపాయలను అందజేయడం మరియు ఎటువంటి ఫీజులు లేకుండా ఉచిత విద్యను అందిస్తున్నట్లుగా ప్రభుత్వ పథకాలను గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేయడ మైనది అదేవిధంగా ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకాన్ని చేపట్టడం జరిగిందని కావున తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి యొక్క అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పీ లు ఇస్మాయిల్ సాబ్, అమరేష్ , రామాంజనేయులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే తెదేపాకు నాయకులు కావాలి

**మడకశిర తెదేపా పరిశీలకులు సుధాకర్**



**గుడిబండ మే 27 మనం న్యూస్ :** మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలే ముఖ్య కారకులని కార్యకర్తలే పార్టీలకు నాయకులుగా వ్యవహరించి గ్రామాల్లో తెదేపాకు అధిక మెజారిటీ తేవాలని మడకశిర నియోజకవర్గం తెదేపా పరిశీలకులు సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమంలో భాగంగా ప్రతి మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో మహానాడుకు సంబంధించిన కార్యక్రమాలను ప్రజలు వీక్షించడానికి పెద్ద తెరను ఏర్పాటు చేయడం జరిగింది. గుడిబండ మండల కేంద్రంతో పాటు జమ్మలబండ గ్రామంలో ఏర్పాటు చేశారు. జమ్మలబండ క్లస్టర్కు చిగుతుర్పి నాగేపల్లి, కరికెర, హిరేతుర్పి, దాసరపల్లి, శంకరగల్లు రాళ్లపల్లి పంచాయతీల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది అదేవిధంగా గుడిబండ క్లస్టర్ కు సంబంధించి మోరుబాగల్ తాళికిర ముత్తుకూరు మందలపల్లి సో, కొంకల్లు, రాయపురం దేవరట్టి పంచాయతీలప్రజలుఅధికసంఖ్యలో హాజం ్యయ్యారు. ఉదయం 10 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు ప్రజలు మహానాడు కార్యక్రమాలను తెరపై వీక్షించారు. మధ్యాహ్నం భోజన వసతిని కూడా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో





స్థానిక నాయకులు తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప,ఉపాధ్యక్షులుశ్రీనాథ్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీసెల్అధ్యక్షులుమంజునాథ్, మండల మైనారిటీ అధ్యక్షులుషబ్బీర్,బూదిపల్లిజయరాం, క్లస్టర్ ఇంచార్జ్లు చిత్ర శేఖర్, రాజు , హిరేతుర్పి గొల్లహట్టికి చెందినచిత్తప్ప, దాసరపల్లి నాగభూషణ్, ఉంగుర చిత్తప్ప మాజీ ఎంపీటీసీలు భోజరాజు వెంకటేష్ నాయకులు శివన్న జయన్న రవికుమార్, నజీర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. రెండవవిడతగాగురువారంమహానాడు కార్యక్రమా లను వీక్షించడానికి అధిక సంఖ్యలో మండల ప్రజలు తరలిరావాలని మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనరసప్ప కోరారు. ఈ కార్యక్రమాలను వీక్షించడానికి బుధవారం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.

# అమడగూరులో ఘనంగా మహానాడు

**అమడగూరు మే 27 మనంన్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక చౌడేశ్వరి కళ్యాణ మండపంలో, నిర్వహించిన మహా నాడు కార్యక్రమంలో భాగంగా బుధవారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మండల కన్వీనర్, గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి. మండల కన్వీనర్ గోపాల్ రెడ్డిమాట్లాడుతూ నందమూరి తారకరామారావు ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి పార్టీని తీసుకు వచ్చారు పార్టీ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలకు ఆద్యం పోసిన ఘనత నందమూరి తారక రామారావు గారికి ఆస్థిలో ఆడబిడ్డకు సమాన హక్కు కల్పించారు మరియు మొట్టమొదటిసారిగా 35 రూపాయలు పెన్షన్ మరియు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన ఘనత కూడా నందమూరి తారక రామారావు గారిది ఆనాడు రాయలసీమ ఎడారిగా మార కూడదని హంద్రీనీవా పథకానికి శ్రీకారం చుట్టి మొదలు పెట్టిన ఘనత నందమూరి తారకరామారావు గారిది అయితే ఈనాడు హంద్రీనీవా పథకాన్ని కొనసాగిస్తూ అనేక చెరువులకు నీళ్లు అందించి అనంతపురం జిల్లా పారిశ్రామిక కారిడార్ గా మార్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది అని తెలియజేశారు అంతేకాకుండా రిజర్వేషన్లు తెచ్చి అణగారిన వర్గాలను రాజకీయంగా వెలుగులోకి తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని ఇప్పటికే ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో మహానాడు వేడుకలు

**పామిడి మే 27 మనం న్యూస్ :** స్థానిక మండల పరిధిలోనీ టీడీపీ నాయకులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో పసుపు పండుగ డిజిటల్ మహానాడు కార్యక్రమం సందర్భంగా పామిడి క్లస్టర్ 11 ఇంచార్జ్ జింకల సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది , ముందుగా టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు జండా



ఆవిష్కరణ చేసి మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం కి పెద్ద ఎత్తున పసుపు సైనికులు పాల్గొన్నారు, డిజిటల్ మహానాడు కార్యక్రమం ని ఎంతో చక్కగా చివరి వరకు వీక్షించి ఈ కార్యక్రమం ని ఘనంగా ముగించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో పామిడి 11వ క్లస్టర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిత్య పూజారులుగా కార్యాలయానికి బడా నాయకులు

**నంబుల పూలకుంట మే 27 మనం న్యూస్ :** ఒక సామాన్య ప్రజలు తమ సమస్యలు కార్యాలయంలో వద్ద అధికారులకు తమ సమస్యలు తెలియ చేస్తామంటే గంటల ప్రకారం వేచి ఉండాలి. కానీ బడా నాయకులు నిత్య పూజారిలాగా గంటల తరబడి కార్యాలయం వద్ద కాలం గడుపుతుంటే ఇంక సామాన్య ప్రజలు వేచి చూచి తిరిగి ఇంటికి వెళ్ళాలి కానీ అధికారులు సామాన్య ప్రజలు కొరక బడా నాయకులు సేవలందించడానికి అన్ని సందేశం ప్రజలలో కలుగుతుంది ఇంకనైనా సంబంధిత అధికారులు స్పందించి బడా నాయకుల నిలయం కార్యాలయం కాకుండా అందరికీ అందుబాటులో మీ యొక్క సేవలు అందాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యేక గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి రూరల్ మే 27 మనం న్యూస్:** కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధిలో భాగంగా నేడు అత్యవసర విభాగం నుంచి జనరల్ వార్డుకు పేషెంట్లను తరలించే ఇంటర్నల్ సీసీ రోడ్డు , వైద్యం నిమిత్తం వచ్చే రోగులకు సౌలభ్యంగా అన్ని విభాగాల వైద్యులకు , ఓ పి పేషెంట్లకు ప్రత్యేక గదులను బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్పలు కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి



ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని వైద్య నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం కృషి చేస్తుందని అందులో భాగంగానే నేడు వైద్యుల కోసం పేషెంట్ల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చెయ్యడం జరిగిందని సాధ్యం అయినంత తొందరగా మిగతా అభివృద్ధి పనులు కూడా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.గతంలో నూతన భవన నిర్మాణం అసంపూర్ణంగా ఉండటం వల్ల , ఒకే చోట డాక్టర్స్ వైద్యం అందించడం రోగులకు అందించే వైద్యసేవలు అస్తవ్యస్థంగా ఉన్నాయని దీని కారణంగా వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్న సమస్యలపై డాక్టర్లు హెచ్ డి ఎస్ చైర్మన్ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మరియు కమిటీ సభ్యులు కేశవ రెడ్డి,రెడ్డి బాషా , లక్ష్మణ కుటాల , వేణుగోపాల్ రెడ్డిల దృష్టికి తీసుకొని రావడం జరిగిందనన్నారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి వైద్యుల కోసం , పేషెంట్ల కోసం ప్రత్యేక గదులను , ఇంటర్నల్ సీసీ రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా చొరవ తీసుకున్నందుకు కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది తరపున ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేసినట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ ఐతీ.హుస్సేన్ తెలిపారు .ఈ కార్యక్రమంలో కదిరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో బక్రీద్ పండుగ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**– పీస్ కమిటీ సభ్యులకు,మత పెద్దలకు కీలక సూచనలు**



**హిందూపురం (మనంన్యూస్) మే 27:** బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తెలిపారు. నేడు గురువారం జరగనున్న ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ హిందూపురం పట్టణంలో పర్యటించి పండుగ వేళ చేపడుతున్న శాంతి భద్రతల చర్యలు, బందోబస్తు, పోలీస్ పికెట్లు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రార్ధ మందిరాలు ఈద్గాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ప్రధాన ఈద్గాల వద్ద ప్రార్థనలు ఎన్ని గంటలకు ప్రారంభమవుతాయి, ఎప్పటికి ముగుస్తాయి, ఎంతమంది హాజరయ్యే అవకాశం ఉందనే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పీస్ కమిటీ సభ్యులకు, మత పెద్దలకు ఎస్పీ పండుగను పరస్పర సహకారంతో ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, అలాంటి సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్ మరియు భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కేవీ మహేష్, సీఐలు జనార్ధన్, ఆంజనేయులు, రాజగోపాల్ నాయుడు, కరీం, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కదిరిలో ఘనంగా వర్చువల్ మహానాడు

**కదిరి రూరల్ మే 27 మనం న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని గట్లు వద్ద ఇన్ఫీరియల్ గార్డెన్ నందు తెలుగుదేశం పార్టీ పరచు వల్ డిజిటల్ మహానాడు కార్యక్రమం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పరిశీలకులు శ్రీ కాళహస్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య నాయుడు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని అంగరంగ వైభవంగా వర్చువల్ డిజిటల్ మహానాడును వీక్షించారు. ఈ మహానాడు కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, శ్రీ కాళహస్తి మార్కెట్ యార్డ్ చైర్మెన్ చెంచయ్య నాయుడు టిడిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులతో కలసి వర్చువల్ మహానాడులో తెలుగుదేశం పార్టీ పసుపు సైనికుల ప్రధాన పండుగ మహానాడు కార్యక్రమాన్ని ఈ ఏడాది ఇందన పొదుపులో భాగంగా వర్చువల్ విధానంలో అది కూడా ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్వహిస్తుండగా నేడు కదిరి రూరల్ గట్లు వద్ద గల ఇంపీరియల్ గార్డెన్ నందు క్లస్టర్ 3 కి సంబంధించిన వర్చువల్ మహానాడుకు



ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పరిశీలకులు, శ్రీ కాళహస్తి మార్కెట్ యార్డ్ చైర్మెన్ చెంచయ్య నాయుడు,స్థానిక నాయకులతో కలసి పాల్గొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి వర్చువల్ గా జరుగుతున్న మహానాడులో జాతీయ నాయకుల ప్రసంగాలను వీక్షించి నాయకుల కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హరి మాజీ కన్వీనర్ చెన్నకేశవులు సింగల్ విండో అధ్యక్షులు నాగూరు శ్రీనివాస్ రెడ్డి రామచంద్ర మాజీ ఎంపీపీ ఈశ్వర్ నాయక్ మాజీ సర్పంచులు భాస్కర గంగులప్పా చంద్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అసాంఘిక కార్యకలాపాలు పై ఉక్కు పాదంతో అణిచి వేస్తాం

**–కళ్యాణ దుర్గం రూరల్ సీఐ నీలకంఠశ్వర,**
**కుందుర్పి ఎస్ఐ మహేష్**
**– క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు పై పోలీసులు దాడి**
**– ఐదుగురు బెట్టింగ్ రాయుళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు**
**–రూ. 20,100లును నగదును స్వాధీనం**

**కుందుర్పి మే 27 మనం న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలులో పేకటా, మట్కా క్రికెట్ బెట్టింగ్, బొమ్మ బొరసు జూదాలు, కర్నాటక అక్రమ మద్యం విక్రయాలు, నాటుసారా ,గంజాయి విక్రయాలు ,తదితర అసాంఘిక కార్యకలాపాలు పైన పోలీసులు ఉక్కు పాదంతో అణిచి వేస్తామని, కళ్యాణ దుర్గం రూరల్ సీఐ, నీలకంటేశ్వర, కుందుర్పి మండల పోలీస్ స్టేషన్ యస్ఐ అధికారి,జి, మహేష్ లు ఘాటు గా హెచ్చరించారు. . జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం కుందుర్పి మండలంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైన పోలీసులు దాడులు చేపట్టారు. కళ్యాణదుర్గం సబ్-డివిజనల్ పోలీస్ అధికారి,రవి బాబు, యస్,డి,పి,ఓ వారి పర్యవేక్షణలో, కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ సీఐ నీలకంటేశ్వర వారి సూచనల మేరకు కుందుర్పి ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ దాడి ఘటనలో ఐదుగురు బెట్టింగ్ రాయుళ్లు ను అదుపులోకి తీసుకున్నారు.విరిచే మ రూ. 20,100లు నగదును , బెట్టింగ్కు ఉపయోగించిన సెల్ఫోన్లు, ఇతర సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**పోలీసుల హెచ్చరిక:**

కుందుర్పి మండలం, పరిసర గ్రామాల్లో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినా, బెట్టింగ్లో పాల్గొన్నా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు ఘాటు గా హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదంతో మెపేలా అణిచివేయడానికి నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. తద్వారా బెట్టింగ్ లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు వెంటనే దయల్ 100 లేదా కుందుర్పి పోలీస్ స్టేషన్కు కానీ సమాచారం ను తెలియజేయాలని కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ సీఐ నీలకంటేశ్వర వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యస్ఐతో పాటు కానిస్టేబుల్ నరసింహులు, నరేష్ లు పాల్గొన్నారు.






# నేడు నీలకంఠా పురంలో ఉచిత క్యాన్సర్ పల్లియేటివ్ కేర్ మెగా ఆరోగ్య శిబిరం

**మడకశిర,మే 27,మనంన్యూస్:** నేడు గురువారం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా దినదిన అభివృద్ధి చెందుతున్న నీలకంఠాపురం గ్రామంలోని శ్రీమతి మైలమ్మ శ్రీరామరెడ్డి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పుట్టపర్తి శ్రీ సత్యసాయి పల్లియేటివ్ కేర్ సెంటర్ నిపుణుల వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరంనిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలోక్యాన్సర్ప్రారంభలక్షణాల గుర్తింపు, నోరు, గొంతు, రొమ్ము, గర్భా శయ క్యాన్సర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.దీర్ఘకాలిక నొప్పులు, తీవ్రమైన అనారోగ్యసమస్యల పరిశీలన చేస్తారన్నారు. మంచానికే పరి మితమైన రోగులకు ప్రత్యేక సల హాలు,సూచనలు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. వృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తామన్నారు. అవసరమైన వారికి తదుపరి చికిత్సలు పట్ల సూచనలు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.పల్లియేటివ్ హోం కేర్ సేవలపై అవగాహనకల్పించానున్నట్లువారువివరించారు. ఈ లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా ఈ శిబిరం నకు హాజరు కావాల్సిందిగావారు కోరారు.నోటి పుండ్లు ఎక్కువ రోజులు మానకపోవడం,అసాధారణరక్తస్రావం,రొమ్ములో గడ్డలు,బరువుఅకస్మాత్తుగాతగ్గిపోవడం,దీర్ఘకాలిక నొప్పులు, తినలేకపోవడం, బలహీనత ఉన్న వారికి అన్ని సేవలు పూర్తిగా ఉచితంగా చేయడం జరుగుతుం దన్నారు. కావున చుట్టూ ప్రక్కలగల గ్రామ ప్రజలు, మహిళలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

# బహుజన్ సమాజ్ పార్టీ 3వ రోజు రిలే నిరాహార దీక్షకు భారీ మద్దతు



- 25 రోజులు గడిచినా దళిత విలేకరి లక్ష్మీనారాయణపై దాడి చేసిన మనీషా నాయర్ , నిందితులను తక్షణం అరెస్టు చేయాలి
- పోలీసు నిర్లక్ష్యాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్తాం
- బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర నాయకులు
- ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టం కఠినంగా అమలు చేయాలి

**అనంతపురం, మే 27 మనంన్యూస్ :** శ్రీ గీతం కాలేజీ చైర్మన్ మనీషా నాయర్ మరియు ఆమె అనుచరులు సీనియర్ దళిత విలేకరి లక్ష్మీనారాయణపై దారుణంగా దాడి చేసిన ఘటనపై బహుజన సమాజ్ పార్టీ (దీక్షా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందనూరు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కుళ్లాయప్ప జిల్లా నాయకులు హరిప్రసాద్, ఎదురూరు ఓబులేసు, సీనియర్ నాయకులు గవ్వల ఓబులేసు, మహిళా నాయకురాలు నాగరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ రోజు రిలే నిరాహార దీక్షకు భారీ స్థాయిలో మద్దతు లభించింది.3వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు..బైనేని శ్రీనివాసరాజు,రంగనాథన్,రాజ్‌కుమార్, ఎం. జామిని, వై సంజీవ, దిమ్మగుడి మల్లికార్జున. బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర నాయకులు అడ్వకేట్‌పేరాల జయచంద్ర, హైకోర్టు న్యాయవాది పి. మంజునాథ సాయి, స్థానిక న్యాయవాది పవన్ కళ్యాణ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షాకారులను



ప్రోత్సహించారు.వారు పోలీసుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు..“25 రోజులు గడిచినా నిందితులను అరెస్టు చేయకుండా, కేవలం నామ మాత్రపు బెయిలబుల్ సెక్షన్లు పెట్టి నిందితులకు అండగా నిలవడం పోలీసు వ్యవస్థ యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనం..సుప్రీం కోర్టు ఆదేశాలను, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి..తక్షణం నాన్-బెయిలబుల్ సెక్షన్లు మార్చి నిందితులను అరెస్టు చేయాలి“ అని లాయర్స్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు..పోలీసులు తమ నిర్లక్ష్య వైఖరిని మార్చుకోకపోతే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, సెక్షన్లు ఆల్టర్నేట్ చేయించి న్యాయం సాధించేంత వరకు న్యాయ పోరాటం కొనసాగించేందుకు సిద్ధమని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది న్యాయవాదులను సమీకరించి రోడ్డుపై నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా పిడీఎస్యు, విద్యార్థి సంఘం నాయకులు వీరేంద్ర, శంకర్, జీవీఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతి గణేష్ నాయక్ఎస్సీ ఎస్టీ రైట్స్ ఫోరం,జిల్లా అధ్యక్షులు బాలకృష్ణసిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సురేష్, దావీదు మానవహక్కుల సంఘం నుంచి జాకీర్ భాష, హరిప్రసాద్ సిఐ



టియు,షేక్ బాషా,ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చందు నాయక్, రమేష్ మరియు వారి బృందం తదితర వివిధ సంఘాలు, పార్టీల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి భారీ మద్దతు తెలిపారు.నిందితులను తక్షణం అరెస్టు చేసి దళిత విలేకరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బహుజన సమాజ్ పార్టీ ఈ న్యాయ పోరాటాన్ని తీవ్రంగా కొనసాగిస్తుందని, దళితులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమం చేస్తుందని స్పష్టం చేసింది.



# త్యాగాల పండుగ.. బక్రీద్



**అనంతపురం, మే 27 మనంన్యూస్ :** బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి. దీనిని “త్యాగాల పండుగ” అని కూడా అంటాని అనంతపురం జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ పేర్కొన్నారు. దీని విశిష్టత గురించి తెలియజేస్తూ.. ప్రవక్త ఇబ్రహీం సొల్లలాహు వా అలైహి వా సల్లం, అల్లాహ్ ఆజ్ఞకు విధేయతగా తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడిన సంఘటనను స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ఆయన భక్తిని చూసి కుమారుడి స్థానంలో ఒక గొర్రెను త్యాగంగా ఇవ్వడం జరిగింది. అందుకే ఈ పండుగ త్యాగం, విశ్వాసం, విధేయతకు ప్రతీకగా భావిస్తారు. ఈ రోజు ముస్లింలు ప్రత్యేక నమాజ్ చేస్తారు మరియు కుర్బానీ (త్యాగం) నిర్వహిస్తారు. కుర్బానీ మాంసాన్ని కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, పేదవారితో పంచుకోవడం ద్వారా దానం మరియు సహకార భావనను పెంపొందిస్తారు. బక్రీద్ మనకు ప్రేమ, సహనం, సహాయసహకారం మరియు మానవత్వం వంటి విలువలను నేర్పుతుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ఆనందంగా జరుపుకునే సోదరభావ పండుగ ఇది. “బక్రీద్ పండుగ మనకు త్యాగం, భక్తి, దానం, మానవత్వం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుంది.” అని మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ తెలియజేశారు.

# ఘనంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

## - భక్తి శ్రద్దలతో మహిళలు సహస్రా నామపారాయణం



**అమరాపురం,మే 27,మనంన్యూస్:** అమరాపురంలో పట్టణంలో వెలసిన ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి అధిక జేష్ఠ మాసం సందర్బంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవ స్థానం అర్చకులు శ్రీనిధిస్వామి తెలిపారు.ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు జరిపి,పంచామృతభిషేకం ప్రత్యేక అలంకరణచేసి మహా మంగళ హారతి నిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.రాత్రి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు స్వామివారికి విష్ణు సహస్రనామ పారాయణం, పూలతో అర్చన వివిధ రకాల పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తాదులకు ఆర్య వైశ్య సంఘం సభ్యులు, మహిళలు స్వీట్లు, పండ్లు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు,సోదర సోదరి మణులు భక్తులు పాల్గొన్నారు.



# హిందువుల నమ్మకాన్ని గౌరవిద్దాం..

- ఆవును కుర్బానీ ఇవ్వకుండా ప్రత్యామ్నాయ జంతువు ఎంచుకుందాం
- యూ జేఏసీ నేతలు

**అనంతపురం, మే 27 మనంన్యూస్ :** ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరిస్తూ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ బక్రీద్ అని, ఈ పండుగ రోజున సాంప్రదాయం ప్రకారం జంతువులను బలి ఇచ్చి, ఆ మాంసాన్ని పేదలకు, బంధువులకు పంచుతారని, అయితే ఆవును కుర్బానీ ఇవ్వకుండా ప్రత్యామ్నాయ జంతువును ఎంచుకోవాలని యూ జేఏసీ నాయకులు తెలిపారు. బుధవారం యూ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడుతూ.. భారతదేశంలో హిందువులు ఆవును ‘గోమాత’గా, లక్ష్మీ స్వరూపంగా అత్యంత పవిత్రంగా పూజిస్తారని, అలాగే చాలా రాష్ట్రాల్లో గోవధపై చట్టపరమైన నిషేధాలు కూడా ఉన్నాయన్నారు. దేశంలో గోవధ వివాదాలకు పూర్తిగా ముగింపు పలకడానికి, భారత ప్రభుత్వం ఆవును ‘జాతీయ జంతువు’గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇస్లాం ధర్మం ప్రకారం కుర్బానీ



(బలి) ఇవ్వడానికి ఆవును కాకుండా గొర్రెలు, మేకలు, ఒంటెలు వంటి ఇతర జంతువులకు కూడా అనుమతి ఉందని, ఆవునే బలి ఇవ్వాలని ఎక్కడా నిబంధన లేదన్నారు. కావున పొరుగున ఉండే హిందూ సోదరుల నమ్మకాలను గౌరవిస్తూ, ఆవులనుకుర్బానీఇవ్వకుండా ఇతర ప్రత్యా మ్నాయ జంతువులనుఎంచుకోవాలనికోరారు.ఒకరి నమ్మకాలనుమరొకరు గౌరవించుకోవడం వల్ల శతాబ్దాల నాటి మన ‘గంగ-జమున తెహజీబ’ (సౌభ్రాతృత్వం) బలపడుతుందని, ఎలాంటి వివాదాలు లేకుండా ప్రశాంత వాతా వరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో యూ జేఏసీ కన్వీనర్ జాఫర్ సాబ్, మాజీ మేయర్ వసీం, మాజీ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, మైనారిటీ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ బాబాషా, టీడీపీ నాయకులు జేఎం బాషా, వైసీపీ నాయకులు ఇషాక్, గరీబ్ కదర్దజీలాన్, జమైత్ ఇస్లామీ నగర జనరల్ సెక్రటరీ హాజీపీరా, షఫీ, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.





## పిఎబిఆర్ 5వ డిస్ట్రిబ్యూటర్ బైపాస్ కెనాల్ కాలువ పరిశీలన

**శింగనమల మే 27 మనం న్యూస్ :** గార్లదిన్నె మండలం పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామము వద్ద ఐదవ డిస్ట్రిబ్యూటర్ బైపాస్ కెనాల్ కాలువ పరిశీలించిన మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలవను ఎర్రగుంట్ల నుండి చివరి ఆయికట్టు సలకం చెరువు వరకు నీరు అందించాలని కోరారు అదేవిధంగా ఈ కాలువ కింద ఉన్న రైతులు దాదాపు 12 గ్రామాల వరకు ఉన్నారు సాగునీరు త్రాగునీరు పశువులకు ఉపయోగపడుతుందని అన్నారు ఈ కాలవను మరమ్మత్తులు చేయించే దిశగా కృషి చేస్తామని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం కాలువను త్వరితగతిన పునరుద్ధించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## మహానాడులో టీడీపీ నేతల సందడి

**కళ్యాణదుర్గం టౌన్ మే 27 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని రెండు క్లస్టర్ల పరిధిలో సిరి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వర్చువల్ మహానాడుకు టీడీపీ నాయకులు భారీగా హాజరయ్యారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, పార్టీ పరిశీలకుడు రామకృష్ణ, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వైపీ రమేష్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల వెంకటేషులు, పట్టణ అధ్యక్షుడు మాదినేని మురళితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.



## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక మాజీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్ మే 27 మనం న్యూస్ :** రాజకీయ పాఠశాల సమావేశంలో వైసీపీ శ్రేణులకు దిశానిర్దేశం కళ్యాణదుర్గం రూరల్ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ పాఠశాల సమావేశంలో పార్టీ పీఏసీ సభ్యులు, మాజీ ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య కార్యకర్తలకు కీలక సూచనలు చేశారు బూత్ లెవల్ ఏజెంట్లు, గ్రామ కన్వీనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారు లేదా వలస వెళ్లిన వారి పేర్ల తొలగింపుపై దృష్టి పెట్టాలని తెలిపారు. నకిలీ, డూప్లికేట్ ఓట్లపై ఎన్నికల సంఘానికి అభ్యంతరాలు తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పారదర్శక ఓటరు జాబితానే ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్న తలారి రంగయ్య, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

## రీ సర్వే పనులు వేగవంతం చేయండి

**నార్పల మే 27 మనం న్యూస్ :** మండలంలోని చామలూరు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ బుధవారం పరిశీలించారు. రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ట్రూ థింగ్ , ఇతర ప్రక్రియల గురించి అడిగి తెలుసుకున్నారు. రీస్ సర్వే పనులను సజావుగా చేపట్టడం లేదని, సజావుగా రీ సర్వే పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో ఎక్కువ టీములను ఏర్పాటు చేసి రీ సర్వే వేగవంతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించి ఇబ్బందులు లేకుండా రి సర్వే పనులు చేయాలని ఆదేశించారు. అనంతరం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్వోలతో మాట్లాడి మొబైల్ అప్లికేషన్లు ఫ్యామిలీ మ్యాపింగ్ ఎంత శాతం పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, మండల సర్వేయర్ బ్రహ్మానందం, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## బక్రీద్‌కు జిల్లా పోలీసుల హై అలర్ట్..సోషల్ మీడియాపై 24 గంటల పోలీస్ నిఘా

**-విద్వేష పోస్టులకు కఠిన చర్యలు తప్పవు..మసీదులు, ఈద్గాల వద్ద భారీ బందోబస్తు**
**-మొబైల్ పెట్రోలింగ్‌తో పోలీసుల అప్రమత్తత..**
**శాంతి సామరస్యాల మధ్య బక్రీద్ జరుపుకోవాలి**
**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**పుట్టపర్తి మే 27 మనం న్యూస్ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, సున్నిత ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. బీట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మొబైల్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి ప్రజల్లో భద్రతాభావం కల్పించాలని పేర్కొన్నారు. అపోహలు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో సమన్వయం కొనసాగించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల్లో అభ్యంతరకర పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు 24 గంటలు సోషల్ మీడియా గ్రూపులను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. పండుగ సందర్భంగా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాహన రాకపోకలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జంతు వధశాలల వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. త్యాగం, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని జిల్లా ప్రజలు శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## హిందూపురం వార్డు సచివాలయాలను తనిఖీ చేసిన జేసీ మౌర్య భరద్వాజ్

**హిందూపురం (మనం న్యూస్) మే 27 :** శ్రీ సత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జునతో కలిసి బుధవారం హిందూపురం పురపాలక సంఘం పరిధిలోని శ్రీకంఠపురం 8, 9వ వార్డు సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ సేవలపై సంబంధిత కార్యదర్శులతో జేసీ సమీక్షించారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలు, సర్టిఫికేట్ల జారీ,





శానిటేషన్, మున్సిపల్ సేవల అమలు విధానంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సచివాలయానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ సేవలను ఆయా వార్డుల ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జేసీ అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

## త్యాగానికి ప్రతీక.. సౌభ్రాతృత్వానికి సందేశం బక్రీద్

**- ఖుర్బానీ.. త్యాగస్ఫూర్తికి ప్రతీక..**
**- బక్రీద్ పర్వదిన సందర్భంగా మనం లో ప్రత్యేక కథనం**



**గోరంట్ల మే 27 మనం న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పర్వదినాల్లో బక్రీద్‌కు ప్రత్యేక స్థానం ఉంది. "ఈద్ ఉల్ అద్హా"గా పిలిచే ఈ పండుగ త్యాగం, విశ్వాసం, సహనం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇస్లామిక్ సంప్రదాయం ప్రకారం అల్లాహ్ ఆజ్ఞకు లోబడి తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధమైన ప్రవక్త ఇబ్రహీం గారి అచంచల భక్తిని స్మరించుకుంటూ ఈ పర్వదినాన్ని జరుపుకుంటారు. అదే త్యాగస్ఫూర్తిని గుర్తుచేసే విధంగా ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు నిర్వహిస్తారు. బక్రీద్ రోజున ముస్లింలు ఉదయం ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక నమాజులు నిర్వహించి దేశ శాంతి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేస్తారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి ఆనందంగా పండుగను జరుపుకుంటారు. పేదలకు సహాయం చేయడం, ఆహారం పంచడం ఈ పర్వదినంలో ప్రధాన విశేషంగా నిలుస్తుంది. ఇటీవలి కాలంలో బక్రీద్ కేవలం మతపరమైన పండుగగానే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకగా మారింది. వివిధ మతాల ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సౌభ్రాతృత్వాన్ని చాటుతున్నారు. శాంతి, ప్రేమ, పరస్పర గౌరవం వంటి విలువలను గుర్తుచేసే బక్రీద్ పండుగ సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తుందని మత పెద్దలు పేర్కొంటున్నారు. త్యాగస్ఫూర్తి, భక్తి, దానగుణానికి ప్రతీకైన పవిత్ర ఆచారం ఖుర్బానీ బక్రీద్ పర్వదినంలో అత్యంత ముఖ్యమైన ఆచారాల్లో "ఖుర్బానీ" ఒకటి. అరబిక్ భాషలో "ఖుర్బానీ" అంటే త్యాగం లేదా సమర్పణ అని అర్థం. అల్లాహ్‌పై భక్తి, విధేయత, విశ్వాసాన్ని చాటే పవిత్ర ఆచారంగా ముస్లింలు దీనిని భావిస్తారు. ఇస్లామిక్ సంప్రదాయం ప్రకారం ప్రవక్త ఇబ్రహీం అల్లాహ్ ఆజ్ఞను పాటించేందుకు తన కుమారుడు ఇస్మాయిల్‌ను త్యాగం చేయడానికి సిద్ధపడ్డారు. ఆయన భక్తిని పరీక్షించిన అల్లాహ్ చివరికి కుమారుడి స్థానంలో జంతువును సమర్పించాడని విశ్వసిస్తారు. ఆ సంఘటనకు గుర్తుగా బక్రీద్ రోజున ఖుర్బానీ నిర్వహిస్తారు. ఖుర్బానీ ద్వారా సమాజంలో దానగుణం, పేదల పట్ల సహానుభూతి, సమానత్వ భావన పెంపొందుతుందని మతపెద్దలు చెబుతున్నారు. త్యాగం చేసిన జంతువు మాంసాన్ని మూడు భాగాలుగా విభజించడం ఆనవాయితీ. ఒక భాగాన్ని కుటుంబ సభ్యులు ఉపయోగించుకోగా, మరో భాగాన్ని బంధుమిత్రులకు, మిగిలిన భాగాన్ని పేదలకు పంచుతారు. ఖుర్బానీ అసలు ఉద్దేశం కేవలం జంతు త్యాగం మాత్రమే కాదు.. మనలోని అహంకారం, స్వార్థం, చెడు ఆలోచనలను త్యజించి మానవత్వాన్ని పెంపొందించుకోవడమేనని మతపెద్దలు పేర్కొంటున్నారు. బక్రీద్ సందర్భంగా నిర్వహించే ఖుర్బానీ ముస్లింల భక్తి, దయ, దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తూ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తుంది.



# బక్రీదు పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డిఎస్పి శివన్నారాయణస్వామి**

**కదిరి, మే 27 మనంన్యూస్:** కదిరి పట్టణంలో జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా స్పెషల్ పార్టీతో ప్రధాన వీధులలో విజిబుల్ పోలిసింగ్ చేసిన కదిరి డిఎస్పి, శివ నారాయణ స్వామి, కదిరి టౌన్ సిఐ, డి. వి. నారాయణ రెడ్డి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకుని కదిరి పట్టణంలో ఆర్టిసి బస్ స్టాండ్, రాజీవ్ గాంధీ నగర్, ఆర్ఎస్ రోడ్, సయ్యద్ వీధి, మశానంపేట, ఆరవ వీధులు, కంచుకోట, జౌకుపాల్యం, పూల బజార్, ఎంజి రోడ్, వలిసాబ్ రోడ్, తదితర ప్రదేశాలలో డిఎస్పి శివ నారాయణ స్వామి, కదిరి టౌన్ సిఐ, డి. వి. నారాయణరెడ్డి, మరియు సబ్-ఇన్స్పెక్టర్ లు, స్పెషల్ పార్టీ పోలీస్ లతో కలిసి ఫుట్ పెట్రోల్లింగ్ నిర్వహించి ప్రజలతో మమేకమై పండగ సందర్భంగా వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకుండా ఉండాలని, సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, రెచ్చగొట్టే సందేశాలు గమనించినట్లు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలు అందరూ ట్రాఫిక్ నిభందనలను అనుసరించి పోలీసులకు సహకరించాలని కోరడం జరిగింది.

# జూడో ఛాంపియన్లుగా ఎంపికైన పురం విద్యార్థులు

**హిందూపురం (మనం న్యూస్) మే 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతి నగరంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించి ఎంపిక అయిన జూడో యువ క్రీడాకారిణిలు మసీరా, సానియా లు సాధారణ ఆటతో మొదలై అసాధారణ స్థాయిలో విజయాలు సాధించిన విద్యార్థినిలు తమ తల్లిదండ్రులు, పాఠశాల పీ ఈ టి ప్రోత్సాహం కోచ్ .ఎన్ ఆర్ ప్రవీణ్ కుమార్ నేర్పిన క్రమశిక్షణ తో కూడిన ఆట తమను పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచి



ఫలితాలు సాధించేలా చేసిందని అన్నారు. హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కార్యాలయం నుంచి అందించిన సహాయం ఆశీర్వాదం మార్గనిర్దేశకత్వం ప్రోత్సాహం మరువలేనిదని ఆయనకు కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి కిషోర్ అందించిన ప్రోత్సాహం సహకారంతో విద్యార్థులు విజయాలను సాధించడం జరిగిందని కోచ్ ప్రవీణ్ బుధవారం అన్నారు. క్రీడాకారులు పట్టుదలతో వివిధ రౌండ్లలో తమ సత్తా చాటుకొని విజయం సాధించడం జరిగిందని హిందూపురం నుండి వచ్చు క్రీడాకారులకు స్థానిక వ్యక్తులు, క్రీడాభిమానులు, సహాయం చేస్తే ఎందరో క్రీడాకారుల భవిష్యత్తుకు బాటలు వేసిన వారు అవుతారని అన్నారు.ఎంపిక అయిన విద్యార్థులను జూడో ఎన్ఎస్ఎన్ఐఎస్ కోచ్ ఎన్ఆర్ ప్రవీణ్ కుమార్, కోచ్ రియాజ్ భాష, ఖాన్ బాబా ఫక్రుద్దీన్, జనార్ధన్ రెడ్డి, వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# సిపిఐ మాజీ ఎంపీ నిధులతో ట్యాంక్ నిర్మాణం




**కుందుర్పి మే 27 మనంన్యూస్:** కుందుర్పిలో స్థానిక పాత సొసైటీ ప్రక్కన ప్రజల తాగునీటి సౌకర్యం కోసం జిఎస్ఎల్ తాగునీటి ట్యాంకు ను నిర్మించారు. కుందుర్పి గ్రామంలో గతంలో తాగునీటి ఎద్దడిని అధికంగా ఉన్నందున స్థానిక సిపిఐ నాయకులు మాజీ యంపి కి విజ్ఞప్తి మేరకు. కృష్ణాజిల్లా మాజీ రాజ్యసభ సభ్యులు , ఎంపీ, 2004లో కామ్రేడ్, దాసరి, నాగభూషణ్ రావు నిధులును ట్యాంక్ నిర్మాణానికి ఆయన కోట నుంచి నిధులు మంజూరు చేశారు. అదేవిధంగా జంబుగుంపల గ్రామంలో కమిటీ హాల్ ,బసాపురంలో పాఠశాలగది , సెట్టూరు మండలంలోని లక్ష్మం పల్లిలో తాగునీటి మినీ ట్యాంక్ నిర్మాణానికి అప్పట్లో మాజీ ఎంపి నిధులు మంజూరు చేసిన విషయం విదితమే. గ్రామంలో తాగునీటి దాహార్తికి ఈ ట్యాంక్ చాలా చక్కగా దోహదపడిందని గ్రామస్తులు తెలిపారు. ఈ జి ఎస్ ఎల్ ఆర్ ట్యాంక్ నిర్మాణం పనులను అప్పటిలో కాస్త ఆలస్యంగా జరిగిన విషయం పాఠకులకు తెలిసింది. ఏట్టకే లకు ఈ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసినట్టు తాగునీటి ట్యాంక్ బోర్డును ఏర్పాటు చేసినట్లు స్థానిక గుత్తేదారులు కామ్రేడ్, హరిదాసులు పేర్కొన్నారు .

# బక్రీద్‌కు పోలీసుల కట్టుదిట్టమైన భద్రత..వదంతులు నమ్మితే చర్యలు తప్పవు

**- ఈద్గా ప్రాంగణాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ అంకిత సురాణా**



**గోరంట్ల, మే 27 మనం న్యూస్ :** బక్రీదు పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని ఈద్గా ప్రాంగణం పరిసరాలను అడిషనల్ ఎస్పీ అంకిత సురాణా స్థానిక సీఐ బోయ శేఖర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అంకిత సురాణా మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, రెచ్చగొట్టే సందేశాలు పంపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పండుగ ప్రార్థనలకు హాజరయ్యే భక్తులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపివేయాలని సూచించారు. యువత శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక నిఘా, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొంటూ ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి బక్రీద్ పండుగను ఆనందంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని అడిషనల్ ఎస్పీ కోరారు.

# మున్సిపాలిటీ పరిధిలో పనితీరు మరింత మెరుగుపడాలి

**- జేసీ భరద్వాజ్ ఆదేశాలు**



**హిందూపురం (మనం న్యూస్) మే 27 :** హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్ఐఆర్‌లో భాగంగా కొనసాగుతున్న ఓటర్ల మ్యాపింగ్, బూత్ లెవల్ అధికారుల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ స్వయంగా ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. హిందూపురంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్ స్థానిక పోలింగ్ స్టేషన్లు 110, 113 లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షేత్ర స్థాయిలో బీఎల్ ఓ లు వెరిఫికేషన్ ఎలా నిర్వహిస్తున్నారనే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, విచారణ ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలో బీఎల్ ఓలకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి వంద శాతం తప్పులు లేని ఓటరు జాబితా పారదర్శకమైన మరియు 100 శాతం తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే ఎస్.ఐ.ఆర్ (SIR) యొక్క ప్రధాన ఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. మరణించిన, వలస వెళ్ళిన ఓటర్ల తొలగింపు విషయంలో ఇంటింటికి జరిగే ఈ వెరిఫికేషన్ ద్వారా మరణించిన ఓటర్లను, అలాగే శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారిని గుర్తించి ఓటరు జాబితా నుండి తొలగించే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అర్హులైన కొత్త ఓటర్లను 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా బీఎల్ ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కల్పించేలా ఎలక్టర్ మ్యాపింగ్ ప్రక్రియను జాగ్రత్తగా పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో బీఎల్ ఓ లు,ఫీల్డ్ వెరిఫికేషన్ పురోగతి మరింతగా మెరుగుపడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహసీల్దార్ వెంకటేశు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మహేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, ఇతర రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా తెలుగుదేశం పార్టీ వర్చువల్ సమావేశం

**- తనకల్లు వర్చువల్ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట**



**తనకల్లు, మే 27 మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ పసుపు సైనికుల ప్రధాన పండుగ పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని ఈ ఏడాది ఇందన పొదుపులో భాగంగా వర్చువల్ విధానంలో అది కూడా ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్వహిస్తుండగా నేడు తనకల్లు మండలం మేజర్ పంచాయతీలో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు క్లస్టర్ 9కి కొక్కంటి క్రాస్ మండ్లిపల్లి బైపాస్ రోడ్డు ఎస్ఎం ఎన్ ఫంక్షన్ హాల్ క్లస్టర్ 10కి సంబంధించిన వర్చువల్ మహానాడుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మహానాడు క్లస్టర్ పరిశీలకులు, శ్రీ కాళహస్తి మార్కెట్ యార్డ్ చైర్మెన్ చెంచయ్య నాయుడు,స్థానిక నాయకులతో కలసి పాల్గొని వర్చువల్ గా జరుగుతున్న మహానాడులో జాతీయ నాయకుల ప్రసంగాలను ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ లో నాయకుల కార్యకర్తలతో కలసి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, మహిళా మండల కన్వీనర్ తోట సరోజమ్మ, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్,సీనియర్ నాయకులు బడా రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ మాజీ మహబూబ్ బాషా, మాజీ సర్పంచ్ బుగుడే గోవిందు, పనికర్ రెడ్డి, పీజీ మల్లికార్జున, ప్రతాప్ రెడ్డి, క్రిష్టప్ప, నారే రఘు నాయుడు, ఓబులేసు, రామచంద్ర, రెడ్డి అప్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పసుపు పండుగ మహానాడు

**శింగనమల మే 27 మనం న్యూస్:** శింగనమల లో బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ ఆదేశానుసారం క్లస్టర్ త్రీ క్లస్టర్-4 పరిధిలో మహానాడు-2026 పసుపు పండుగ కార్యక్రమాన్ని శిశీగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు, సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి దుర్గ ఆంజనేయస్వామి దేవాలయం మరియు మసూద్ స్వామి దర్గా కళ్యాణ మండపాలలో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి డిజిటల్ స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ మహానాడు ప్రసంగాన్ని నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## టీచర్ కడియాల రాధాకృష్ణ మృతదేహానికి నివాళులు

**– ఎమ్మెల్యే సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి మే 27 మనం న్యూస్ :** పుట్టపర్తిలో ఉపాధ్యాయుడు కడియాల రాధాకృష్ణ మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వారు, రాధాకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ, కడియాల రాధాకృష్ణ మంచి ఉపాధ్యాయుడిగా సమాజంలో గుర్తింపు పొందారని, ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై రాధాకృష్ణకు నివాళులర్పించారు.

## ఘనంగా పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– 2029లో శ్రీధర్ అన్నను మంత్రిగా చూడాలన్నదే మా ఆకాంక్ష**
**– మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆకాంక్ష**



**అమడగూరు, మే 27 మనం న్యూస్:** సత్య సాయి జిల్లా సాధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతర శ్రామికుడు, పేదల పెన్నిధి, పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో భారీ జన సందోహం మధ్య అత్యంత వైభవంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మహానేత వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం. మహానేత వైఎస్ఆర్ విగ్రహం ఎదుట భారీ కేక్ కట్ చేసి ఘనంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ 2029లో పుట్టపర్తి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మంత్రిగా చూడాలన్నదే మా ధ్యేయం మా ఆకాంక్ష అన్నారు. అనంతరం నాయకులు , కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు పంచుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తనకంటి జయప్ప, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి శివశంకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శేషరెడ్డి, జిల్లా డాక్టర్ల వైద్య విభాగం అధ్యక్షులు నక్కల రమేష్ బాబు, సర్పంచులు సురేందర్ రెడ్డి, ఆదినారాయణ, నరసింహులు, శంకర, ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, నారాయణ, వైయస్సార్ సిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి,లోకేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎస్పాల్, ఉత్తప్ప, నాగరాజు, కాజా పేరా, తబ్రెజ్ , సిభక్తుల,నారాయణస్వామి, శివరాం, ప్రభాకర, మహిళా నాయకురాలు గంగులమ్మ, పాండురాజు, ఆన్సర్, నవీన్, ఫకీర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో ప్రయాణిస్తుండగానే వ్యక్తి మృతి

**– కళ్లముందే కన్న కొడుకు మృతిని చూసి తల్లి రోదన..**
**– ప్రయాణికుల కంటతడి**



**నల్లచెరువు, మే 27 మనం న్యూస్ :** తనకల్లు మండలం ఈతోడు గ్రామానికి చెందిన రామ్మోహన్ (31) బస్సులో ప్రయాణిస్తుండగానే మృతి చెందిన ఘటన బుధవారం విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, స్థానికుల వివరాల మేరకు..రామ్మోహన్ తన తల్లి, మరో వ్యక్తితో కలిసి తనకల్లు వద్ద మదనపల్లి--కదిరి సూపర్ లగ్జరీ బస్సు ఎక్కారు. అనంతరం బస్సు నల్లచెరువు ప్రాంతానికి చేరుకునే సరికి రామ్మోహన్ ఒక్కసారిగా అస్వస్థతకు గురై బస్సులోనే కుప్పకూలిపోయాడు. సమాచారం అందుకున్న వారు పరిశీలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు గుర్తించారు. కొడుకు తన కళ్లముందే మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించడంతో అక్కడున్న ప్రయాణికులు సైతం భావోద్వేగానికి గురయ్యారు. ఆమె రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.అనంతరం కొక్కంటి క్రాస్‌కు చెందిన వందేమాతరం టీమ్ సభ్యులు స్పందించి మృతదేహాన్ని స్వగ్రామమైన ఈతోడుకు తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రామ్మోహన్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## పేదలకు సీఎం చంద్రబాబు కొండంత అండ :ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**– ఆపదలో ఉన్న కుటుంబాలకు పెద్ద కొడుకులా సీఎం సహాయం**
**–మహానాడు వేదికగా 20 మందికి రూ.15.43 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
**–23 నెలల్లో పుట్టపర్తి నియోజకవర్గానికి రూ.3.85 కోట్లకు పైగా సాయం**





**పుట్టపర్తి, మే 27మనం న్యూస్ :** రాష్ట్రంలో ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కొండంత అండగా నిలుస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా ఇంటి పెద్ద కొడుకులా స్పందిస్తూ సీఎం చంద్రబాబు సహాయం అందిస్తున్నారని ఆమె తెలిపారు.పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొత్తం రూ.15,43,915 విలువైన




సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 23 నెలల్లో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్ల 85 లక్షల 82 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో వైద్య సహాయం కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎంతో ఊరట లభిస్తోందని, వైద్య చికిత్సల కోసం అప్పుల పాలవుతున్న పేదలకు ఈ సహాయం జీవనాధారంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే స్పందించే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2లోగా ఈ-కేవైసీ పూర్తి చేయండి

**–గడువు దాటితే రేషన్ యూనిట్లు తొలగింపు**
**–జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ హెచ్చరిక**



**పుట్టపర్తి, మే 27 మనం న్యూస్ :** జిల్లాలోని అన్ని రేషన్ కార్డుదారులు జూన్ 2వ తేదీ లోగా తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ మేరకు స్పష్టం చేశారు. గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేయని యూనిట్లను తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పూర్తి చేయాలని పౌరసరఫరాల ఉప తాసిల్దార్లకు సూచించారు. అదేవిధంగా గ్యాస్ డెలివరీ, రేషన్ పంపిణీ వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఐసిడిఎస్, సోషల్ వెల్ఫేర్, బీసీ మరియు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టళ్లలో వసతులు, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ తనిఖీలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై జాయింట్ కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా తూనికలు కొలతల అధికారి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీఈఓ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, పౌరసరఫరాల డీటీలు పాల్గొన్నారు.

## హిందూపురం నియోజకవర్గంలో ఘనంగా మహానాడు వేడుకలు

**– భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు**



**హిందూపురం (మనం న్యూస్) మే 27:** హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో 11 క్లస్టర్ల పరిధిలో ప్రత్యేక ఏర్పాట్లతో మహానాడు కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. హిందూపురం పట్టణంతో పాటు లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో మహానాడు వేదికల సమీపంలో పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామరావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి



నారా లోకేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిత్రాలతో భారీ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు జెండాలతో పట్టణాలు, గ్రామాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి నాయకులు పార్టీ ఆవిర్భావం నుంచి సాధించిన విజయాలు, రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందించిన పరిపాలన గురించి వివరించారు. నాయకుల ప్రసంగాలకు కార్యకర్తలు హర్షధ్వానాలతో స్పందిస్తూ పార్టీపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహానాడు సందర్భంగా యువత, మహిళలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయోత్సవంలా నిర్వహించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువై పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు స్పష్టం చేశారు.